# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 194 | గురువారం 10-07-2025 | పేజీలు : 12 | వెల-3







# ప్రైవేటు పాఠశాలల నిలువు దోపిడీ

జూలై 9 పల్లె వెలుగు దినపత్రిక

- అడ్డగోలుగా ఫీజుల వసూళ్లు
- పాఠశాలల్లోనే అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు
- సీబీఎస్ఈ బోధన అంటూ అబద్ధపు ప్రచారాలు
- మోసపోతున్న తల్లిదండ్రులు విద్యార్థులు
- ఇంగ్లీష్ పేర్లతో బోల్తా కొట్టిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు
- విద్యార్థుల భద్రత గాలికొదిలేసిన పాఠశాలల యాజమాన్యాలు
- నాగారం, దమ్మాయిగూడలలో ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం
- అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన
- సదరు యాజమాన్యాలపై చర్యలకు పలువురి డిమాండ్

## రేషన్ బియ్యం అక్రమార్కులపై
# ఉక్కుపాదం



రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపనుంది. పేదల కోసం ఉద్దేశించిన సబ్సిడీ బియ్యాన్ని అక్రమంగా ఎగుమతి చేసే వారిపై పీడీ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ల కింద కఠిన కేసులు నమోదు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అయితే, నిబంధనలు పాటిస్తూ చేసే చట్టబద్ధమైన బియ్యం ఎగుమతులకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో కాకినాడ, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి మనోహర్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎగుమతి చేసే బియ్యంలో

- రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులకు ఎలాంటి అభ్యంతరం లేదు
- రేషన్ బియ్యాన్ని కలిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- అక్రమార్కులపై పీడీ యాక్ట్, బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు
- కాకినాడ, విశాఖ, నెల్లూరు పోర్టుల వద్ద 24/7 చెక్ పోస్టులతో నిఘా
- జాతీయ రహదారులపైనా తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశం
- విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు పెంచాలని మంత్రి సూచన

# రేషన్ కావాలంటే.. 8 కి.మీ. వెళ్లాలి



- కొండపై ఉన్న గిరిజనులకు తప్పని కష్టాలు
- సిగ్నల్స్ సక్రమంగా లేక అవస్థలు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి

# చేసిన మంచినీ చెప్పరా.. దుష్ప్రచారం అడ్డుకోలేరా?



- తోతాపురి మామిడికి కిలోకు రూ.4 అదనంగా ఇచ్చి కొనిపించాం
- 80% కొనేశాక జగన్ హడావుడి
- రైతుల వద్దకు వెళ్లి తలకాయలు రప్పా రప్పా నరుకుతామంటారా?
- ఎక్కడా లేని విధంగా పొగాకును 275 కోట్లు వెచ్చించి కొనిపించాం
- నిత్యావసరాల ధరలు తగ్గించాం
- మహిళా ఎమ్మెల్యేను దూషించినా మీరు స్పందించరా?
- మంత్రులు, ఎమ్మెల్యేల్లో ఉదాసీనత
- దీంతో ప్రజల్లో వైసీపీ దుష్ప్రచారం
- క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులకు చంద్రబాబు క్లాసు

# పేదలకు నాణ్యమైన విద్య అందాలి



# ప్రైవేటు పాఠశాలల నిలువు దోపిడీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల పరిధిలోని నాగారం, దమ్మాయిగూడలలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇంటర్నేషనల్, టెక్నో, గ్లోబల్, వరల్డ్ తదితర పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా సదరు పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాల బోర్డులకు విదేశీ పేర్లు తగిలించి సీబీఎస్ఈ సిలబస్ భోదన అంటూ తల్లిదండ్రులను బోల్తా కొట్టిస్తున్నాయి. సీబీఎస్ఈ అనుమతి లేకున్నప్పటికీ యాజమాన్యాలు పాఠశాలలకు ఆయా పేర్లు పెట్టి మోసాలకు పాల్పడుతున్నాయి.పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంలను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి.కీసర మండలంలోని ఆయా పాఠశాలల్లో సీబీఎస్ఈ కోర్స్ అనుమతి లేనప్పటికీ ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్నాయి. దీంతో తమ పిల్లలను ఇంగ్లీష్ స్కూల్లో చేర్పిస్తున్నామనుకుంటూ తల్లిదండ్రులు మోసపోతున్నారు. కనీసం ఆయా స్కూల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేనప్పటికీ యాజమాన్యాలు మాత్రం కలర్ ఫుల్ పాంప్లెంట్లు, బోర్డులు వేసి తల్లిదండ్రులను తమ వైపు ఆకర్షిస్తున్నాయి. దీంతో ఆయా పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు లేవని, ఇంగ్లీష్ పేర్లతో తమను బోల్తా కొట్టిస్తున్నాయని తెలియక తల్లిదండ్రులు తమ పిల్లలను అక్కడ చేర్పిస్తున్నారు. తీరా రెండు నెలలు గడిచిన తర్వాత అసలు విషయం తెలిసి తల్లిదండ్రులు లబోదిబో మంటున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను గాలికి వదిలేసి భద్రత లేని ఇరుకు భవనాలలో పాఠశాల నిర్వహణను యాజమాన్యాలు చేపడుతున్నాయిప్రస్తుతం కీసరలోని కొన్ని స్కూల్‌లలో 7వ తరగతి వరకు మాత్రమే అనుమతులు ఉండి, పదవ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నా కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవటం లేదు. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు అనుమతులు లేనప్పటికీ నిబంధన విరుద్ధంగా తమ పాఠశాల బోర్డులో ఇంటర్నేషనల్, టెక్నో అని రాయించి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు.అదేవిధంగా నాగారం, దమ్మాయిగూడ తదితర ప్రాంతాల్లోని కొన్ని పాఠశాల యజమాన్యాలు ఇంగ్లీష్ పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని వారు అంటున్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తుంది పల్లె వెలుగు.




# పేదలకు నాణ్యమైన విద్య అందాలి

తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసమేనని, మెరుగైన సేవలు వారికి అందాలని అప్పుడు...ఇప్పుడు ఎప్పుడైనా సరే కోరుకుంటానని సీఎం చంద్రబాబు అన్నారు. పేదలకు, మధ్యతరగతికి, రైతాంగానికి ఉపయోగపడినప్పుడే సాంకేతికతకు సార్థకత అని అభిప్రాయపడ్డారు. వివిధ శాఖల్లో బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, సమాచారం, ఆర్టీజీఎస్, స్వరా?ంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సామర్థ పెంపు తదితర అంశాల్లో బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గరచేసే విషయంలో ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతిపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత యుగంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉందని, దానివల్ల చాలా వరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోందని, ఆగస్టు 15 నాటికి 95 నుంచి 97 శాతం ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చేస్తాయని తెలిపారు. "బిల్‌గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారముంది. టెక్నాలజీ పరంగా ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యం ఉంది. అందుకే వారితో కలిసి పనిచేస్తున్నాం." అని వివరించారు.

**విద్య, వైద్యం ప్రజలకు భారం కాకూడదు...** వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణం ఉందని చంద్రబాబు అన్నారు. "రాను రాను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారింది. కొన్ని రోగాలకు రూ.కోట్లు మేర డబ్బులు అవసరమవుతోంది. ప్రజలపై వైద్యఖర్చుల భారం తగ్గాలి. దీనికోసమే ఆరోగ్య రంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై ద ృష్టి పెట్టాం." అని తెలిపారు. పుట్టే పిల్లల్లో వైకల్యం మొదలుకొని పోషకాహారలోపాల వరకు గుర్తించడానికి కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యను, తక్కువ ఖర్చుతో పేదలకు, మధ్య తరగతి ప్రజలకు అందించడం టెక్నాలజీతో సులువు అవుతుందన్నారు. పంటలు వేయడం మొదలుకుని పంట అమ్ముకునేంతవరకు రైతులు ఎలాంటి మెళకువలు అనుసరించాలనే అంశంపై పక్కా సమాచారం అవసరమని, డేటా అందుబాటులో ఉంటే... దానికి అనుగుణంగా సాగు చేస్తారన్నారు. ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో రాష్ట్రం దేశంలో నాలుగో స్థానంలో ఉందన్నారు. ప్రతిదీ ఆన్‌లైన్‌లో ఉందని, ఫైళ్ల క్లియరెన్స్ కూడా ఆన్‌లైన్‌లో చేస్తున్నామన్నారు. మెడికల్ ఎక్యూపమెంట్ తయారీ చేసే మెడ్‌టెక్‌జోన్ ఏపీలోనే ఉందన్నారు. అమరావతిలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, దీనికి బిల్‌గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటామని చెప్పారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, బిల్‌గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేసిన మంచినీ చెప్పరా.. దుష్ప్రచారం అడ్డుకోలేరా?

**ఏం చేశామో చెప్పలేరా?** కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన సందర్భంగా మంత్రులందరికీ వారి శాఖల్లో ఏడాదిలో చేసిన అభివ ృద్ధి పనులను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని సీఎం ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ తప్ప మిగిలిన వారెవ్వరూ ఆ పని చేయకపోవడంపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరచుకోవాలని పదేపదే చెబుతున్నా.. ఎందుకు చేయడం లేదని నిలదీశారు.

## రేషన్ బియ్యం అక్రమార్కులపై ఉక్కుపాదం:

ఎట్టి పరిస్థితుల్లోనూ పీడీఎస్ బియ్యం కలవకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తేల్చిచెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రంలోని కీలకమైన కాకినాడ, విశాఖపట్నం, క ృష?పట్నం (నెల్లూరు) పోర్టుల వద్ద 24/7 పనిచేసేలా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరాన్ని బట్టి మరిన్ని చెక్‌పోస్టులను పెంచాలని సూచించారు. కాకినాడ పోర్టులో నియంత్రణ మెరుగ్గా ఉందని, ఇదే తరహా పటిష్టమైన నిఘాను విశాఖ, నెల్లూరు పోర్టుల వద్ద కూడా అమలు చేయాలన్నారు. జాతీయ రహదారులపై కూడా అనుమానం ఉన్నచోట తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి నిఘా ముమ్మరం చేయాలని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ రవాణాపై ఇప్పటికే కేసులు నమోదవుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. కాకినాడ జిల్లాలో 85, విశాఖపట్నంలో 92, నెల్లూరు జిల్లాలో 62 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీటిలో పోర్టు ప్రాంతాలకు సంబంధించిన కేసులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.

## పవన్ ను కలిసిన ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్ భేటీ అయ్యారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి మాధవ్ వెళ్లారు. ఈ సందర్భంగా మాధవ్‌ను పవన్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీగానే కాకుండా, రెండు పార్టీల మధ్య రాజకీయ సమన్వయంపై చర్చించేందుకు వేదికగా నిలిచింది. ఈ సమావేశంలో ప్రధానంగా కూటమి ప్రభుత్వ కార్యాచరణ, ప్రభుత్వంలో భాగస్వామ్యం, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై ఇరువురు నేతలు చర్చించారు. ముఖ్యంగా, మిత్రపక్షాలైన జనసేన, టీడీపీ, బీజేపీల మధ్య మరింత సమన్వయం పెంచుకోవడమే లక్ష్యంగా వీరి మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. కాగా, అంతకుముందు విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాధవ్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవికి ఆయన ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. గతంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేసిన మాధవ్‌కు ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది.

# కృషితో నాస్తి దుర్భిచ్చం.

## -పట్టదలతో ప్రగతికి బాటలు వేసుకొన్న విద్యార్థి

**మంత్రాలయం జూలై 10 (పల్లె వెలుగు ప్రతినిధి)**చాలా కాలం క్రిందట ఒక గురువు ఆశ్రమంలో విద్యను అభ్యసించడానికి ఒక విద్యార్థి వచ్చాడు. ఆశ్రమంలో విద్యార్థులందరూ తమ గురువు చెప్పిన విషయాలను ఆకళింపు చేసుకోవడంలో చురుగ్గా ఉండే వారు. కానీ ఈ కొత్తగా వచ్చిన విద్యార్థి మాత్రం వాళ్ళను అనుసరించ లేక పోతున్నాడు. వాళ్ళతో సమానంగా రాణించలేక అసహాయుడౌతున్నాడు. గురువు గారు ఇదంతా గమనిస్తున్నారు. ఒకరోజు ఆయన ఆశిష్యుణి? పిలిచి హస్త సాముద్రికాన్ని పరిశీలించ దలచి చేయి చాపమన్నాడు. కొద్ది సేపు పరిశీలించిన మీదట శిష్యునితో శిష్యా! నీజాతక రీత్యా నీకు విద్యా యోగం లేదు. అంత వెతికినా నీఅరచేతిలో విద్యకు సంబంధించిన దాఖలాలు కనిపించడం లేదు కదా! అన్నాడు. అప్పటికే నిస్ప ృహలో ఉన్న ఆశిష్యుడు ఇంకా క్రుంగి పోయాడు. నాయనా! నీవిక మీఇంటికి వెళ్ళి నీకు తగిన వ ృత్తిని చేసుకోవడం ఉత్తమం అన్నాడు.గురువు.బరువెక్కిన హ ృదయంతో ఇంటిబాట పట్టాడు శిష్యుడు. దారిలో మదినిండా ఆలోచనలే. కలత చెందిన మనసులో ములుకుల్లా బాధించే ఆలోచనలు తప్ప ఏమి ఉంటాయి? ఓ పక్క తల్లిదండ్రులు ఏమంటారోననే బాధ. మరో పక్క స్నేహితులు గేలిచేస్తారనే శంక. ఇరుగు పొరుగువారు తనని తక్కువగా చూస్తారేమే ననే సందేహం. ఇలా పరిపరి విధాలా ఆలోచిస్తూ ఉందుకు సాగిపోతున్నాడు. కొద్ది దూరం వెళ్ళాక దాహంగా అనిపించింది.చుట్టూ చూశాడు. ఒక గ్రామం సమీపంలో చేద బావి కనిపించింది. గ్రామస్తులు అందులోనుంచి ఒక రాతి గిలక సాయంతో నీటిని తోడుకుంటున్నారు. ఆబావిలోని నీటితో దాహం తీర్చుకుని పక్కనే ఉన్న చెట్టు నీడన సేద తీర్చుకుందామని కూర్చున్నాడు. బావి వైపే చూస్తున్నాడు. తాడుతో ఒరిపిడి చెందడం వలన రాతి గిలక అరిగిపోయి ఉంది. శిష్యుడి మదిలో ఒక ఆలోచన మెదిలింది. చేదగా చేదగా బలహీనమైన తాడు వల్ల ఒక రాయే అరిగిపోయింది. అలాంటిది సాధనతో నేను విద్య నార్జించలేనా? నావిద్య పూర్తి చేసుకోకుండా ఇంటికి తిరిగి వెళ్ళను. అని ద ృఢ నిశ్చయంతో ఆశ్రమానికి తిరుగుముఖం పట్టాడు. తిరిగి వచ్చిన శిష్యుణి? చూసి గురువుగారు ఆశ్చర్య పోయారు. గురువు గారికి మళ్ళీ తనఅరచేయి చూపించి గురువు గారూ! మీరన్న విద్యా రేఖ ఇక్కడ ఎక్కడ ఉంటుందీ నాకు చూపించండి. అన్నాడు. తన వేలితో గుర్తులు చూపించాడు. ఇప్పుడే బయటకు వెళ్ళి వస్తానంటూ వెళ్లాడా శిష్యుడు. దగ్గర్లో ఉన్న ఒక పదునైన రాయిని తీసుకుని గురువు గుర్తును చూపించిన చోట గీత లాగా కోసుకున్నాడు. తిరిగి గురువు దగ్గరికి వచ్చాడు. గురువు గారూ! నాక్కూడా విద్యారేఖ ఉంది. నేను ఇంటికి వెళ్ళ దలుచు కోలేదు. దయచేసి మిగతవాళ్ళతో పాటూ నాకు విద్యను బోధించండి అని ప్రాధేయ పడ్డాడు. గురువు గారికి నోటమాట రాలేదు. శిష్యుడికి విద్యపట్ల గల ఆసక్తి చూసి ఆయన హ ృదయం ద్రవించి పోయింది. అతని పట్టుదలకు ముగ్దుడు అయ్యాడు. అతనికి కూడా విద్యనేర్పడం ప్రారంభించాడు. అనతి కాలంలోనే ఆ విద్యార్థి మిగతా వారందరినీ మించి పోయాడు. పెద్దయ్యాక, ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన, భాషగా, భావిస్తున్న, సంస్క ృతానికి వ్యాకరణం రచించాడు. చరిత్రలో మిగిలిపోయాడు. ఆయన పేరే ... పాణిని.(మహాకవి)



## కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 9పల్లె వెలుగు**



తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ ఆదేశాల మేరకు బుధవారం లోని యేసునాథపురం 157 బూత్ లో బూత్ కన్వీనర్ కె సుభాష్, కో కన్వీనర్ చింతల శేఖర్,ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పతకాలు అమలు చేస్తున్న విధానం పై ప్రజలకు వివరించారు. ఉదయం నుండి ప్రతి ఇంటికి వెళ్లి తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అందించడం జరిగిందని దీపం పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళలను గుర్తించి వారికి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రామారావు సంజీవ రాయుడు నాని అశోక్ పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి. సిఐటియు డిమాండ్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 9 పల్లె వెలుగు** దేశం,రాష్ట్రంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో వైఫల్యం చెంది మాట మారుస్తూ,పేద ప్రజలపై పన్నుల భారం వేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిఐటియు డిమాండ్ చేసింది కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు కార్మికులు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని ఈ సంవత్సరం ఏప్రిల్ అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపు దాల్చడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు పనిగంటలు 10 గంటలనుండి మరియు 12 గంటలకు మార్చి వెట్టిచాకిరి చేయించుకోవాలని ప్రభుత్వాలు చూస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్లను గవర్నమెంట్ ఉద్యోగులని తప్పుడు సమాచారం ఇస్తూ సంక్షేమ పథకాలు ఇవ్వకుండా తుంగలో తొక్కిందని సమాన వేతనాల, సిక్కు లీవ్,కారుణ్య నియామకాలు జరపాలి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలి, పెండింగ్లో ఉన్న మూడు డీఏలను ప్రభుత్వకాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈపీఎఫ్ రద్దు చేస్తూ జిపిఎఫ్ అమలు చేయాలని విద్యుత్ శాఖను ప్రైవేట్ కరణకు రద్దు చేస్తూ అదానీ స్మార్ట్ మీటర్ విధానాన్ని అమలు చేస్తూ ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తుందని, పాత మీటర్లు ఉన్న వాటితోనే పని చేర్పించాలని అధిక భారాలను ప్రజల పైన వేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని సిఐటియు డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వినతిపత్రం సమర్పించారు అనంతరం భారీ ర్యాలీతో సంత మార్కెట్ టీబి రోడ్డు మీదుగా నాలుగు రోడ్ల సెంటర్ చేరుకొని మానవహారంగా ఏర్పడి నినాదాలు పట్టణ కార్యదర్శి రమేష్ బాబు పట్టణ అధ్యక్షులు వెంకటయ్య మరియు తాళ్ల శ్రీనివాసులు యూటీఎఫ్ జిల్లా నాయకులు ఫక్రుద్దీన్ స్కీం వర్కర్ల నాయకులు మున్సిపల్ కార్మికులు వెంకటయ్య ప్రతాపు సాల్మన్ ఓబులేసు శివ శ్రీరాముడు జయరాముడు శీను సుధాకర్ రాజ్యలక్ష్మి జయలక్ష్మి సావిత్రి సువర?మ్మ శివయ్య అంగన్వాడీ టీచర్లు ఆయాలు రాజ్యలక్ష్మి సిహెచ్ గాంధీ సుధామణి నరసమ్మ భారతి భారీగా కార్మికులు పాల్గొన్నారు.




## పరిశ్రమలను ప్రమాదరహితంగా నిర్వహించేందుకు నిబంధనల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి .

**భీమవరం చీఫ్ బ్యూరో జులై 9పల్లె వెలుగు** బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా క్రైసిస్ గ్రూప్ సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశంను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర కెమికల్స్ కలిగిన పరిశ్రమలు మూడు ఉన్నాయని వాటిలో తణుకు ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్, తణుకు జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ నిర్వహణలో ఉన్నాయని, భీమవరం డెల్టా పేపర్ మిల్స్ లిమిటెడ్ మూసి వేయబడిందన్నారు. అలాగే 34 పరిశ్రమలు సాధారణ ప్రమాదాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. వీటిలో అమోనియం కెమికల్స్ ఫ్యాక్టరీ ప్రాంతం నుండి 1.5 కిలోమీటర్ల పరిధి దాటి విస్తరిస్తే జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులైన వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, రెవిన్యూ, పోలీస్ తదితర వర్గాలను వినియోగించి ప్రమాదాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ద్వారా ఏ విధమైన ప్రమాదాలు సంభవించలేదని, భవిష్యత్తులో కూడా పరిశ్రమల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాద రహిత జిల్లాగా ఉండేలా అధికారులు క ృషి చేయాలి అన్నారు. జిల్లాలో ఉన్న 54 ప్రమాదకర పరిశ్రమలలో జిల్లాస్థాయి కమిటీ 43 పరిశ్రమలను తనిఖీ చేసి ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను రూపొందించడం జరిగిందన్నారు. మిగతా 6 యూనిట్లు కూడా వెంటనే పరిశీలించి ఆన్ సైట్ ఎమర్జెన్సీట్లను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగతా ఐదు పరిశ్రమలు పనిచేయడం లేదన్నారు. తనిఖీల్లో 43 పరిశ్రమల్లో గుర్తించిన లోపాలను సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు, వాటిలో కొన్ని ఫ్యాక్టరీల యజమాన్యం లోపాలను సరిచేసి నివేదికను అందజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన పరిశ్రమలు వెంటనే నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రమాదకరమైన పరిశ్రమల్లో మాక్ డ్రిల్ ను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఫ్యాక్టరీలలో ప్రమాదాలను నివారించేందుకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసేలా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, భీమవరం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులతో ఒక కమిటీని నియమించడం జరిగిందన్నారు. భారీ ప్రమాదాలు జరిగిన సందర్భలో ఎదుర్కొనేందుకు పరిశ్రమల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలలో ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ ఆర్ డి ఎఫ్ బ ృందాలు విస్త ృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పరిశ్రమల లోపల రక్షణ చర్యల ప్రణాళిక తో పాటు, పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో తీసుకోవలసిన రక్షణ చర్యల ప్రణాళికను కూడా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కె.వెంకటేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ జి.గీతా బాయ్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, , భీమవరం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రామక ృష?, సిఐటియు జనరల్ సెక్రటరీ కె.రాజా రామ్మోహన్ రాయ్, ఆంధ్ర షుగర్స్, జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ జగదీష్ మెరెయిన్స్, తదితర వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. .



# రేషన్ కావాలంటే.. 8 కి.మీ. వెళ్లాలి

మెళియాపుట్టి మండలం అడ్డివాడ గ్రామంలో 36 గిరిజన కుటుంబాలు ఉన్నాయి. వీరికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బందపల్లి జీసీసీ డిపోలో రేషన్ సరుకులు అందించేవారు. ప్రస్తుతం ఈ డిపో భవనం శిథిలావస్థకు చేరడంతో.. మరో కిలోమీటరు దూరంలో ఉన్న రామచంద్రపురం పాత రైతుభరోసా కేంద్రంలో రేషన్ సరుకులు అందజేస్తున్నారు. గత నెల నుంచి ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ రద్దు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని అడ్డివాడ గిరిజనులు పేర్కొంటున్నారు. కొండపై ఉన్న తమ గ్రామం నుంచి నాలుగు కిలోమీటర్లు నడిచి నర్సింగపల్లి చేరుకుని, అక్కడి నుంచి ఆటోలో మరో నాలుగు కిలోమీటర్లు వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. అక్కడ కూడా సిగ్నల్స్ సక్రమంగా లేకపోవడంతో రోజంతా నిరీక్షిస్తున్నామని పేర్కొంటున్నారు. మెళియాపుట్టి మండలం కేరాశింగి, గూడ గ్రామాల్లో 83 కుటుంబాలు ఉన్నాయి. వీరు సైతం ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న డబారు జీసీసీ డిపోకు వెళ్లి సరుకులు తీసుకోవాల్సి వస్తోంది. రేషన్ బియ్యంతో కాలినడకన కొండలు ఎక్కేందుకు ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు వాపోతున్నారు. గిరిజన ప్రాంతాల్లో రేషన్ సరుకుల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ దుకాణాలు దూరంగా ఉండడంతో కొండపై నుంచి కిందకు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరుకుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీని రద్దు చేసింది. డిపోల్లో రేషన్ డీలర్ల ద్వారా సరుకులు అందజేస్తోంది. మారుమూల గిరిజన గ్రామాల్లో జీసీసీ డిపోల ద్వారా రేషన్ సరుకులు ఇస్తోంది. కాగా, అక్కడ సిగ్నల్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చెట్లు, కిటికీలకు సెల్‌ఫోన్లు వేలాడదీసి.. అక్కడ నుంచి వైఫై ద్వారా బయోమెట్రిక్ వేయిస్తున్నారు. కొన్ని సందరాలో సర్వర్ పనిచేయకపోవడంతో రోజంతా నిరీక్షణ తప్పడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలోని 16 మండలాల్లో 676 గ్రామాలు ఉన్నాయి. మెళియాపుట్టి మండలంలో అడ్డివాడ, కేరాశింగి, గూడ, చందనగిరి, దబ్బగూడ తదితర గ్రామాలు కొండపై ఉన్నాయి. ఆయా గ్రామ గిరిజనులంతా రేషన్ సరుకుల కోసం కొండ దిగి ఆరేడు కిలోమీటర్లు రాకపోకలు సాగించాల్సిందే. హిరమండలం మండలంలో కిరిడివలస, బోంగిగూడ, మిర్రిగూడ గ్రామాలు కొండపై ఉన్నాయి. సారవకోట మండలంలో అశోకం, బురుజువాడ, గూడ, బోంతుగూడ గ్రామాల గిరిజనులు కూడా కొండపైనే జీవనం సాగిస్తున్నారు. కొత్తూరు మండలంలో అడ్డంగి, ఆర్తీతోపాటు మందస మండలంలో భావనసాయి, గుడ్డికోల, లతితపురం, మదనగుడ్డియాలి, కొండమేర గ్రామాలు కొండపై ఉన్నాయి. ఆయా గ్రామస్థులంతా రేషన్ సరుకులు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని, కొండపైనే రేషన్ సరుకులు అందించాలని కోరుతున్నారు. ఈ విషయమై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వద్ద ప్రస్తావించగా.. 'రేషన్ దుకాణాలు దూరంగా ఉండడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు ద ృష్టికి తీసుకెళ్లాం. వచ్చే నెల నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామ'ని తెలిపారు.

# సీమ ప్రజాప్రతినిధులారా

## సాగునీటి అభివృద్ధి పై మీ వైఖరి ఏమిటి అంటున్న "బొజ్జా"

**పల్లె వెలుగు జూలై 9 :** రాయలసీమ ప్రజాప్రతినిధులారా! సాగునీటి అభివృద్ధి పై మీ వైఖరి ఏమిటి అంటూ రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ప్రశ్నిస్తున్నారు. బచావత్ క్రిమినల్ రాయలసీమలోని అనేక ప్రాజెక్టులకు( కేసి కెనాల్ తుంగభద్ర ఎగువ కాలువ హెచ్ ఎల్ సి తుంగభద్ర దిగువ కాలువ ఎల్.ఎల్.సి ఎస్ ఆర్ బి సి భైరవాణి తిప్ప, గాజుల దీన్నె ప్రాజెక్టు, సాగునీటి హక్కులను కల్పించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం రాయలసీమలో నిర్మాణంలో ఉన్న నాలుగు ప్రాజెక్టులకు (తెలుగు గంగ గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ) హక్కులు కల్పించిందని అన్నారు. ఈ ప్రాజెక్టులు అన్నింటికీ క ృషా?జిల్లాలే ఆధారం. క ృషా? జలాలు లభిస్తున్నప్పటికీ ఈ ప్రాజెక్టుల నిర్మాణాలు అసంతృప్తిగా ఉండటము లేక నిర్వహణ సరిగా లేకపోవడం వలన క ృషా? జలాలను వినియోగించలేకపోతున్నామని అన్నారు. ఈ విధంగా రాయలసీమ వినియోగించుకోలేని నీళ్లు ఒకవైపు శ్రీశైలం గేట్లు ఎత్తడం వలన క ృషా?జిల్లా దగ్గర సముద్రంలో కలుస్తున్నాయని మరొకవైపు రాయలసీమలో ప్రాజెక్టుల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటం వల్ల రాయలసీమ ప్రాజెక్టు రిజర్వాయర్ నుండి ప్రధాన మరియు ఉపకాలవల నుండి కుందులు పెన్నా నదుల ద్వారా నెల్లూరు వైపు ప్రయాణించి సముద్రానికి చేరుతున్నాయని అన్నారు. క ృషా? జలాలు సముద్ర మార్గాలను ఎంచు కుంటున్నాయి కానీ ఈ క ృషా? జలాలను రాయలసీమ పంట పొలాల వైపు మళ్ళించడానికి నిర్మాణాలు పూర్తి చేయడం అవసరమైన రిజర్వాయర్లను ప్రధాన కాలువలను నిర్మించడం నిర్వహణను సక్రమంగా చేయడానికి ఎందుకో రాయలసీమ ముఖ్య మంత్రులకు మనసుప్పడం లేదని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గతంలో 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఇప్పుడు కూడా ఈ రాష్ట్రాన్ని ఏలుతున్నారు కానీ, రాయలసీమ పంట పొలాలకు నీళ్లు ఇవ్వడానికి ఎందుకో నిధులు కేటాయించి పనులు పూర్తిచేసే కార్యచరణ చేపట్టడం లేదని అన్నారు. ఉన్న క ృషా? జలాలను సద్వినియోగం చేసుకోవడానికి చేపట్టాల్సిన నిర్మాణాలను విస్మరించి పోలవరం పట్టిసీమల ద్వారా రాయలసీమ సస్యశ్యామలమని గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వచ్చారని అన్నారు. 11వ సంవత్సరంలో ఆ విషయాలు మరిచిపోయి గోదావరి బనకచర్ల ద్వారా మాత్రమే రాయలసీమ సస్యశ్యామలం అంటూ రాయలసీమ సమాజాన్ని ఊరిస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా శ్రీశైలం రిజర్వాయర్ గేట్లు ఎత్తి క ృషా? జలాలను సముద్రం వైపు మళ్ళించడానికి ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని అన్నారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి మాత్రం కావాల్సిన నిర్మాణాలను పూర్తి చేయలేదని, కానీ శ్రీశైలం గేట్లు ఎత్తి క ృషా? జలాలను సముద్రం వైపు మళ్ళించడానికి ముఖ్యమంత్రి శ్రీశైలం వచ్చి క ృషా? జలాలను సముద్రం వైపు మళ్లిస్తూనే గోదావరి బనకచర్ల తోనే రాయలసీమ సస్యశ్యాబలం అనే విధానాన్ని మరి ప్రకటించడం కాస్త విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి బనకచర్ల తోనే రాయలసీమ సస్యశ్యామలం అనే విధానం పై రాయలసీమ ప్రజా ప్రతినిధులు తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని రాయలసీమ సమాజం కోరుకుంటున్నాను అన్నారు. ఇదే సందరరేలో రాయలసీమ ప్రజా ప్రతినిధులు క్రీం అంశాలపై కూడా స్పష్టమైన వివరణ ఇవ్వాలని రాయలసీమ సమాజం కోరుకుంటుందని అన్నారు. క ృషా? జలాలపై ఆధారపడిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగాకపోవడంతో అవసరమైన రిజర్వాయర్లు ప్రధాన కాలువల నిర్మాణం చేపట్టకపోవడం నిర్వహణలోపంతోనూ మీ నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీరు పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందడం లేదని అన్నారు. ఆ విధంగా వినియోగించుకోవాలని నిరంత సముద్రం వైపు పరుగులు తీస్తున్నదని అన్నారు. రాయలసీమ ప్రజా ప్రతినిధులు అధికారంలోకి వచ్చి సంవత్సరం రోజులైనా ప్రాజెక్టులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మాత్రం విడుదల కాలేదని ప్రతిపాదన పంపాను నిధులు విడుదల కాగానే పనులు మొదలు పెడతామంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారని అన్నారు. అందరూ రాయలసీమ ముఖ్యమంత్రి అయిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో రాయలసీమ ఎడారిగా మారుతున్నదని, క ృషా? జలాలు మాత్రం సముద్రం వైపు పరుగులు చేస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తీర?ంలో మరియు వ్యవసాయ యోగ్యమైన భూమిలో రాయలసీమ 42 శాతం భూభాగం కలిగి ఉందని అన్నారు. కానీ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా కేవలం ఎనిమిది శాతం వ్యవసాయ యోగ్యమైన భూమికే నీరు లభిస్తున్నది అని అన్నారు. సాగునీటి హక్కులను రాయలసీమ ప్రాజెక్టులు పూర్తిగా వినియోగించుకుంటే రాయలసీమలో 21 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమికి సాగునీరు అందించవచ్చునని అన్నారు. కానీ అరకొర నిధులు కేటాయించడం వలన రాయలసీమ ప్రాజెక్టుల పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్నట్లు ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాజెక్టులను గాడిలో పెట్టడానికి రాయలసీమకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో 42 శాతానికి పైన నిధులను తప్పకుండా కేటాయించాల్సి ఉందని అన్నారు. ఈ అంశంపై రాయలసీమ ప్రజా ప్రతినిధులు తీవ్రంగా ఆలోచన చేయాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్ర విభజన చట్టం వెనుకబడిన జిల్లాలకు కేటాయించిన ప్రత్యేక ప్యాకేజీని సాధించడంలో గత 11 సంవత్సరాలుగా ముఖ్య మంత్రులు అందరూ నిర్లక్ష్యంగా వ్యవహరించార ని అన్నారు. ఈ నిధులు సుమారు 30 వేల కోట్ల రూపాయలు సాధిస్తే మీ నియోజకవర్గాలలో చెరువుల నిర్మాణం పునరుద్ధరణ సామాజిక అడవులలో అభివ ృద్ధితో పెన్నా దాని ఉపనదుల పున రుజ్జీవనం చెరువులను వాగులు, వంకలు, నదులు కాలువలతో అనుసంధానం చేసుకొని



అవకాశం ఉంటుందని అన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేసుకోవడంలో ఈ ప్రత్యేక ప్యాకేజీ సాధించడం కూడా కీలకమైన అని అన్నారు ఈ అంశంపై ద ృష్టి? లేదా ఈ నిధులను "గోదావరి బనకచర్లకు మళ్ళించుకోవాలని ముఖ్యమంత్రి గారి ఆలోచనలను సమర్ధిస్తారా? అని ప్రశ్నించారు. క ృషా? జలాలను వినియోగించుకోవడానికి ప్రాజెక్టులు పూర్తిగా ప్రాధాన్యత ఇవ్వకుండా గోదావరి బనకచర్ల తోనే రాయలసీమ సస్యశ్యామలం అనే మభ్యపరిచే మాటలతోనే కాలం వెళ్లబుచ్చుతారా? రాయలసీమ అభివ ృద్ధికి నిర్మాణాత్మకంగా పనిచేస్తారా అంటూ కూడా ప్రశ్నించారు. వివక్షతో కూడిన విధానాల వలన రాయలసీమ ఉపయోగించకుండా లేని కృషా? జలాలను మన రాయలసీమ భూభాగం నుండి దిగువకు మళ్ళించి సముద్రం పాలు చేయడం, దీనికి బదులుగా గోదావరి నది జలాలను జీవో నుంచి ఎగువన ఉన్న రాయలసీమకు ఎత్తిపోసుకుని రాయలసీమ సస్యశ్యామలం చేస్తాం అంటున్న పాలకుల మాటలు " ఉలగ పోసుకుని ఎత్తుకోవడంలాగా " ఉందని ఇక్కడి సమాజం వింతగా, విడ్డూరంగా చూస్తోందని అన్నారు. అప్పుడు "పట్టిసీమ ద్వారా రాయలసీమ సస్యశ్యామలం " అన్నారు.. ఇప్పుడు "గోదావరి బనకచర్ల తో రాయలసీమకు గేమ్ చేంజ్ అంటున్న పాలకుల చర్యలను రాయలసీమ సమాజం విశ్వసించడం లేదని అన్నారు. రాయలసీమ ప్రజా ప్రతినిధులు పై విషయాలపై ఆత్మవలోకనం చేసుకోవాలని అన్నారు. రాయలసీమ సాగునీటి రంగ అభివ ృద్ధికి తమ స్పష్టమైన వైఖరి ప్రకటించి అందుకు తగ్గట్టుగా కార్యచరణ చేపట్టి రాయలసీమ సమాజానికి అండగా నిలవడానికి క ృషి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అప్పుడే తారు రోడ్డుకు గుంతలా!

### దెబ్బతిన్న రోడ్డు పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 9 :** సరిగ్గా నేటికీ అంటే గురువారం నాటికి ఈ తారు రోడ్డు నిర్మించి నెలరోజులయ్యింది. అప్పుడే ఈ తారు రోడ్డుకు గుంతలు ఏర్పడ్డాయి రోడ్డు పొడవునా అక్కడక్కడ చీలికలు సైతం ఏర్పడడంతో ఇదేం రోడ్డు రా బాబు అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద బండి ఆత్మకూరు నుండి కొరటమద్ది వరకు వయా ఎర్రగుంట్ల మీదుగా రోడ్డు నిర్మించేందుకుగాను శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి 3.25 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. నిధులు మంజూరు కావడమే ఆలస్యం రోడ్డు నిర్మాణం కాస్త చకచకా జరిగిపోయింది. ఆగమేగాల మీద ప్రారంభోత్సవాలకు ఆర్ అండ్ బి అధికారులు కూడా సన్నాహాలు చేశారు. గత జూన్ నెల 10వ తేదీన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈ తారు రోడ్డుకు ప్రారంభోత్సవం చేసి వెళ్లారు. గత నెల రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షాలకే తారు రోడ్డుకు గుంతలు ఏర్పడ్డాయి. తేలికపాటి వర్షాలకే తారు రోడ్డుకు గుంతలు పడ్డాయి అంటే అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ రోడ్డు నిర్మాణం దెబ్బ తినిందని పాదచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డు దెబ్బతిన్న విషయాన్ని కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకొని వెళ్ళినట్లుగా తాజా సమాచారం.

## బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 9** స్థానిక సంస్థలు, సర్పంచ్ ఎన్నికల ద ృష్ట్యా ఓటర్ల జాబితా తయారీలో అధికార యంత్రాంగం ద ృష్టి సారించింది. ఈ మేరకు బండి ఆత్మకూర్ తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం బూతు లెవెల్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ యేసు ప్రేమతో కుమార్ తో పాటు అసిస్టెంట్ ఎలక్ట్రానిక్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బండి ఆత్మకూరు తాసిల్దార్ పద్మావతమ్మ హాజరైనారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఫారం6,6ఏ ద్వారా నమోదు చేయడంతో పాటు కొత్త ఓటర్లను కూడా గుర్తించాలని కోరారు. ఇంటింటి సర్వే నిర్వహించి స్థానికేతర్లను ఓటర్ల నమోదు నుండి తొలగించి పకడ్బందీగా ఓటర్ జాబితాను తయారు చేయాలని బిఎల్ఓ లకు సూచించారు.



## గడివేముల సహకార సంఘా కేంద్రానికి ఎరువుల కొనుగోలుకు పొట్టెత్తిన రైతన్నలు..

### ప్రతి రైతుకు అందేలా చేస్తాం సీఈఓ.ఆదినారాయణ.



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలో గల రైతు వ్యవసాయ సహకార సంఘానికి రైతులు ఎరువులు కొనుటకు పోటెత్తిన రైతన్నలు సందడిగా మారిన సహకార సంఘం ప్రాంతం, వానదేవుడు కరుణించడంతో వేసిన పంటలకు అదునైన సమయముగా భావించి రైతన్నలు యూరియా కొనుటకు సహకారం సంఘం నందు ప్రభుత్వ అందించే మద్దతు ధర యూరియా బస్తా కేవలం 266 రూపాయలు, అదేవిధంగా10:26 ఎరువు బస్తా 1720 రూపాయలు లభించడంతో చాలామంది రైతులు సహకార సంఘాన్ని ఆశ్రయించడం జరిగింది. ఇదే బస్తా బయట కొనాలంటే 20 నుంచి 30 రూపాయల వరకు వెచ్చించి కొనవలసి వస్తుంది కానీ కూటమి ప్రభుత్వము రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందించే విధంగా రైతు దేశానికి వెన్నెముక లాంటివాడుగా భావించి సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు ఎక్కడ కొరత లేకుండా అందించేందుకు ముందుకు రావడం జరిగింది.ఇందుకు రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,మొబైల్ నెంబరు కచ్చితంగా తీసుకొని రావాలి ప్రతి రైతుకు ఐదు బస్తాల చొప్పున అందించేందుకు సహకార సంఘం సీఈఓ.ఆదినారాయణ రైతులకు ఎక్కడ లోటు లేకుండా అందించేందుకు క ృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు క్యూ లైన్ లో పాటించి (భూమి ముందు,) ఎరువులను తీసుకెళ్లడం జరిగినది..




## బాబు పాలనలోనే గ్రామాల అభివృద్ధి

### టిడిపి గ్రామ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 9:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలోనే గ్రామాలు అభివ ృద్ధి చెందుతున్నాయని బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. సూపరి పాలనలో తొలి అడుగు లో భాగంగా బుధవారం బండి ఆత్మకూరులో ఇంటింట ప్రచారం నిర్వహించి సూపర్ పథకాల అమలు తీరు తెన్నుల గురించి లక్ష్మిరెడ్డి ప్రజలకు వివరించారు. కుటుంబంలో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీతో పాటు వ ృద్ధులకు వికలాంగులకు పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గత వైయస్సార్ ఐదు సంవత్సరాల ప్రభుత్వ పాలనలో గ్రామాలలో ఎక్కడ ఒక రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదని అన్నారు. గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మించేందుకుగాను శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించారని లక్ష్మి రె డి తెలిపారు. ప్రత్యేకించి బండి ఆత్మకూరులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు వేసేందుకు గాను 35 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. రోడ్డు వేసేందుకు గాను అక్రమ కట్టడాలు ఉన్నప్పటికీ వాటిని తొలగించే విషయంలో ప్రజలకు నచ్చజెప్పి సిమెంటు రోడ్డు వేయించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సిమెంట్ రోడ్డు వేయడం వల్ల ప్రజలందరికీ ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. రానున్న రోజులలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివ ృద్ధి చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు.లక్ష్మి రెడ్డి వెంట బూత్ కన్వీనర్ బియ్యగారి అంజత్ అలీ తదితరులు ఉన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నందు శాంతిరామ్ మెడికల్ కాలేజ్ జనరల్ హాస్పిటల్, విజ్ఞాన్ న్యూస్ ఛానెల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ ను 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంప్ మా వార్డు నందు ఏర్పాటు చేసినందుకు ముందుగా హాస్పిటల్ సిబ్బంది,విజ్ఞాన్ న్యూస్ ఛానెల్ వారికి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఆలాగే ఆయన చేతుల మీదగా అక్కడికి విచ్చేసిన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇలాంటి కార్యక్రమం వార్డు నందు ప్రతినెల ఏర్పాటు చేయడానికి మా తరపున మా తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్.ఎం.డి.ఫరూక్, ఎన్.ఎం.డి.ఫిరోజ్ తరుపున ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అధిస్తాం అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,చిన్న రాముడు, హిమమ్ హుస్సేన్,విజ్ఞాన్ న్యూస్ ఛానెల్ రిపోర్టర్స్,శాంతిరామ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సుపరిపాలన తొలిఅడుగు.



**పల్లె వెలుగు నంద్యాల.** సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం 8వ రోజున నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుగ్గరాముడు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు జరుగుతున్న అభివ ృద్ధి గురించి వివరిస్తూ ముందుకు సాగడం జరిగింది.అదే విధంగా ప్రజలు వివరించే సమస్యలు మై టీడీపీ యాప్ ద్వారా వారి యొక్క సమస్యలను నమోదు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు, చిన్న రాముడు,హిమమ్ హుస్సేన్, ఉజార్ బాష, ధనుంజయుడు,శంకర్ తదితరులు టీడీపీ నాయకులు కార్యకర్తలు బూత్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 9 :** స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ అంగన్వాడీ సూపర్వైజర్లు ఆశా వర్కర్లు బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జరిగిన ఒక సమావేశంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు వెంకటరమణ వసంత ఆశ యూనియన్ నాయకుడు భాగ్యమ్మ సువర?మా సుశీలమ్మలు మాట్లాడుతూ స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. స్వఛభారత్ కార్మిక సంఘం నాయకుడు శీను మహేష్ మాట్లాడుతూ కనీస వేతనాలు ఇచ్చి పెళ్లికి వేతనాలు ఇవ్వాలని కోరారు. అనంతరం తాసిల్దార్ పద్మావతమ్మకు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు ఆయాలు ఆశాలు స్వఛభారత కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి సిబ్బంది సమ్మె సంపూర్ణం, జయప్రదం.

## బీమా చట్టాల సవరణ బిల్లును తీసుకురావద్దు . ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం తగదు . రిక్రూట్మెంట్, జీఎస్టీ తగ్గింపు, పాత పెన్షన్ విధానం డిమాండ్లను పరిష్కరించాలి.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఎల్ఐసి సిబ్బంది సమ్మె సంపూర్ణముగా జయప్రదం చేసినట్లు ఎల్ఐసి సంఘం కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది సమ్మె కార్యక్రమంలో ఎల్ఐసి సంఘం కార్యదర్శి రమేష్ బాబు, ప్రెసిడెంట్.వి.రవి శంకర్ శుక్ల మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్టనున్నదని, దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఏ రకమైన ప్రయోజనం లేదని అన్నారు. బీమా ప్రీమియంలపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆయన కోరారు. సంస్థలో పని భారం బాగా పెరిగిందని, 3,4 తరగతుల సిబ్బంది కోసం రిక్రూట్మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. దేశంలో రాజస్థాన్, మరో నాలుగు రాష్ట్రాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, ఎల్ఐసి లో కూడా అందరికీ పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని అన్నారు. సమ్మెకు సంఘీభావంగా లియాఫీ నాయకులు ఎం .శ్రీనివాస్ రెడ్డి, తిరుపాలు, ఎం.కే. రామచంద్ర మూర్తి, జే. రామాంజనేయులు, కుమ్మిత శ్రీనివాసులు మాట్లాడారు. ఈ సమ్మె కార్యక్రమం లో యూనియన్ నేతలు డి. హరిప్రియ, ఎ. భువనేంద్ర,పి.సి. రామకృష?డు,టీ.మీ.డి.షాకీర్,సభ్యులందరూపాల్గంటున్నారు.

# పేరెంట్స్ టీచర్ సమావేశానికి అందరూ ఆహ్వానితులే

## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరి



**దొర్నిపాడు జూలై 9 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు జూలై10తేదీగురువారంజరగబోయే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి అందరూ ఆహ్వానితులేనని దొర్నిపాడు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుచెన్న కేశ్వరిఅన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొర్నిపాడు జడ్పీ పాఠశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించబోయే మెగా పేరెంట్స్ ,టీచర్స్ ,ప్రజా ప్రతినిధుల సమావేశానికి హాజరుకావాలని ప్రతి ఇంటింటికి తిరిగి విద్యార్థుల చేత ఆహ్వాన పత్రికలను పేరెంట్స్కు ప్రజాప్రతినిధులకు అందజేసినట్లు ఆమె తెలిపారు, ఈ సమావేశానికి తాసిల్దార్ సుభద్ర, ఎంపీడీవో సావిత్రి ,పోలీస్ శాఖ వారిని ఆహ్వానించినట్లు ఆమె తెలిపారు పాఠశాల అభివ ృద్ధి, విద్యాభివ ృద్ధికి అందరి సహకారం అవసరమన్నారు ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు. సీఐటీయూ

## సెంటర్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) సమాన పనికి బి సమానమే వేతనం ఇవ్వాలి. సీఐటీయూ



**రాజుపాలెం జూలై 9 పల్లె వెలుగు** రాజుపాలెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ర్యాలీ చేసి అనంతరం మానవహారం నిర్వహించి అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుర్రం డేవిడ్ రాజ్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ....

**జాతీయ సార్వత్రిక సమ్మె డిమాండ్స్.** కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి. కనీస వేతనం నెలకు . 26,000 చెల్లించాలి. కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి. ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం, స్థిర–కాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదు. అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గ ృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలి. ఎన్.పి.ఎస్–యు.పి.ఎస్ ని రద్దు చేసి పాత చట్టబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలి. పిఎఫ్, బోనస్పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి. దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ను నమోదు చేసుకోవాలి. సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్.ఒ కన్వెన్షన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి. ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి. వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివేయాలి. ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి. ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తుపై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల బీమాను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి. విద్యుత్ సవరణ చట్టం–2022ని రద్దు చేయాలి. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. అందరికీ ఉచిత విద్యను అందించాలి. ఆరోగ్య సంరక్షణ, తాగు నీరు, పారిశుధ్యం, గ ృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి. 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి. అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్.ఆర్.ఎ) కఠినంగా అమలు చేయాలి. జీవ వైవిధ్య చట్టం, 2023–అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలి. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణలన్నిటినీ తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి. భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లను ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకురావాలి. ఈ–శ్రమ్ పోర్టల్ నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య బీమా, ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలి. ఇంటి పనివారికి ఐ.ఎల్.ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించేలా చట్టం రూపొందించాలి. బిలియనీర్లపై కార్పొరేట్ పన్ను, ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి డబ్బును సేకరించాలి. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేఛ్ఛ, సాంస్కృతిక బహుళత్వం, భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బ తీసే, దేశ సమాఖ్య రక్షణను దెబ్బ తీసే చర్యలను కేంద్ర ప్రభుత్వం. గ్రామ రెవెన్యూ సహాయకులు. అధ్యక్షులు జె. జైపాల్, కార్యదర్శి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు గారు ఎన్.భరత్, %०%. ఖలీల్, అంగన్వాడి హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సురేష్. జి.రత్నమ్మ, వసుంధర అంగన్వాడీలు దాదాపుగా వందమంది పాల్గొన్నారు, గ్రామ రెవెన్యూ సహాయకులు 30 మంది పాల్గొన్నారు, మిగతా నాయకులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# జులై 9 జరిగే సార్వత్రిక సమ్మెకు అంగన్వాడీల పిలుపు



**దొర్నిపాడు జూలై 9 పల్లె వెలుగు న్యూస్** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మన రాష్ట్రంలోని అంగన్వాడి సిబ్బంది పాల్గొంటున్నట్లు మండల అంగన్వాడీ వర్కర్ సీనియర్ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా న్యాయమైన కోరికలు డిమాండ్ల కొరకు మేము సమ్మెలో పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు, బుధవారం తాసిల్దార్ సుభద్ర కు నిరసన తెలియజేస్తూ వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు, తాసిల్దార్ కార్యాలయం ముందు మా కోరికలు నెరవేర్చాలంటూ నినాదాలు చేస్తూ ధర్నా చేశామన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వం గుర్తించాలని, ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మినీ సెంటర్లను మారుస్తూ జీవో ఇవ్వాలని ,వేసవి సెలవులు ఇవ్వాలి, కార్మిక కోడ్ లను రద్దు చేయాలి, బాల సంజీవినియాప్ లో మార్పు చేయాలని ,తదితర డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు ధర్నా నిర్వహిస్తామని అన్నారు, కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్స్ ,ఆయాలు, కార్మిక సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ పొందిన అధ్యాపకులను అభినందించిన జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి



**ప్రొద్దుటూరు జూలై 9 పల్లె వెలుగు** డాక్టరేట్ పొందిన అధ్యాపకులను అభినందించిన జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ గణిత శాస్త్రం విభాగంలో గోంగిలి రెడ్డి సుదర్శన్ రెడ్డి, క్రీడా వ్యాయామ విభాగంలో నంద్యాల రఘునాథరెడ్డి గార్లకు రాయలసీమ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొంది ప్రొద్దుటూరుకే వన్నె తెచ్చిన వీరికి స్థానిక విజ్ఞాన్ మహిళ కళాశాల కార్యాలయంలో దుశ్యాలవాలతో కప్పి మెమొంట్ ఇచ్చి అభినందించిన జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి, భవిష్యత్తులో వీరు అత్యున్నత శిఖరాల చేరుకొని మరిన్ని సత్కారాలు పొందాలని, ఇంకా మరిన్ని గౌరవప్రదమైన మన్ననలు పొంది పొద్దుటూరుకు మరింత మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు కుడా మంచి భవిష్యత్తు ఇవ్వాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, నాగరాజు, భాస్కర్, దేవానంద్, హరినాథ్, లక్ష్మిరెడ్డి బిసి నాయకులు క ృష?య్య యాదవ్, శ్రీనివాసులు అభినందించడం జరిగింది. తదితరులు

# నంద్యాల పట్టణ సమగ్ర అభివ ృద్ధి కోసం నిరంతరం ప్రజా పోరాటాలు.

## 31 మంది కార్యవర్గం కౌన్సిల్ తో నూతన సమితి ఏర్పాటు. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ .




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** మంగళవారం జరిగిన సిపిఐ పట్టణ 17వ మహాసభ లో తీర్మానించిన తీర్మానాలను సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి తో కలిసి సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది . అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం సిపిఐ పట్టణ 17వ మహాసభ శ్రీనివాస సెంటర్ నుండి రామక ృష? డిగ్రీ కాలేజీ పక్కన ఉన్న వివేకానంద ఆడిటోరియం వరకు 500 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు . అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పట్టణంలో నెలకొన్న కొన్ని సమస్యలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఆధ్వర్యంలో పట్టణంలో కుందు, మద్దిలేరు వాగు, శామకాలువ మధ్యలో నిలుపుదల చేసిన వరద రక్షణ గోడ త్వరగా పూర్తిచేసి పట్టణము వరద ముంపుకు గురికాకుండా చూడాలని అన్నారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించాలని తెలిపారు. పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానం చేసి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ సమగ్ర అభివ ృద్ధి కోసం నిరంతరం ప్రజా పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాలని తెలియజేశారు. సిపిఐ పట్టణ కౌన్సిల్ 35 మందితో ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శిగా కె ప్రసాద్ , సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులుగా భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .

# ఫ్యూచర్ ఆన్ ప్రీస్కూల్ గుర్తింపు రద్దు చేయాలి...

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట అధ్యక్షులు జగన్ డిమాండ్...

**జమ్మలమడుగు జూలై 9 పల్లె వెలుగు** జమ్మలమడుగు పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ 2 చంద్రశేఖర్ గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజర్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, జమ్మలమడుగు పట్టణంలో సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ఫీచర్ ఆన్ ఫ్రీ స్కూల్ నర్సరీ ,ఎల్కేజీ ,యూకేజీ, ప్రీస్కూల్ ఏర్పాటు చేసుకొని ఎటువంటి మండల విద్యాశాఖ అధికారుల పర్మిషన్ లేకుండా విచ్చలవిడిగా విద్యార్థులను అడ్మిషన్ చేర్చుకుంటూ రకరకాల ప్రోగ్రాం పేర్లతో ఇప్పటికే దాదాపు వేలాది రూపాయలు విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గరగా వసూలు చేస్తూ ఎటువంటి బ్రాంచెస్ లేకపోయినా 50 ప్లస్ బ్రాంచెస్ ఉన్నాయంటూ ప్రచారం చేసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇప్పటికే యూనిఫామ్ ప్రోగ్రామ్స్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ఫ్యూచర్ ప్రీ స్కూల్ పై మండల విద్యాశాఖ అధికారులు విజిట్ చేసి విచారణ జరిపి వాటి గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాం...



# ఎన్నికల ప్రక్రియలో బీఎల్వోల పాత్ర కీలకం




## కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ఎన్నికల ప్రక్రియలో బీఎల్వోల పాత్ర చాలా కీలకమైందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎస్బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్లోలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బీఎల్వోలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బీఎల్వోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నుండి 6 రోజులపాటు బీఎల్వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఒక్కో రోజు 50 మంది చొప్పున 258 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం 30 మార్కుల పరీక్ష పెట్టి, సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూరు బాష, ఆర్ఐ రాజు, సినియర్ అసిస్టెంట్ సాదిక్, పాల్గొన్నారు.



# గత వైసీపీ పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య వ్యత్యాసం ప్రజలు గమనించాలి





### రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుంది...ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గత వైసీపీ పాలనకు కూటమి ప్రభుత్వం పాలన కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ఎంపీ నాగరాజు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమం, అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజలు వివరించారు.. అంతకు ముందు ఎస్బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివ ృద్ధిని కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసి చూపించిందన్నారు..ఇక ఈ నాలుగేళ్లలో ఆలూరులో వేదవతి ప్రాజెక్టును నిర్మించడంతో పాటు కర్నూలు టూ బళ్ళారి జాతీయ రహదారిని నిర్మిస్తామన్నారు...ఇక రాష్ట్రం కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్న ఎంపీ... సీఎం చంద్రబాబు రాష్ట్రాభివ ృద్ధికి అహర్నిశలు క ృషి చేస్తున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలూరు పరిశీలకులు ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకట శివుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ , హొళగుంద మండల అధ్యక్షుడు తిప్పయ్య, మాజీ అధ్యక్షుడు శేషగిరి , మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి. సిపిఐ.




**మహానంది, పల్లె వెలుగు** దేశం, రాష్ట్రంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో వైఫల్యం చెంది మాట మారుస్తూ, పేద ప్రజలపై పన్నుల భారం వేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి ఆర్ సామెల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక చట్టాలను తెస్తూ బడా పారిశ్రామికవేత్తలను వూడిగం చేస్తూ అంబానీ అదానిలకు దాసోహం చేస్తుందన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తూతూ మంత్రంగా అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ తీరును మార్చకపోతే, సిపిఐ ఉద్యమాలను అంచలంచలుగా ముమ్మరం చేస్తుందని,కులం లేని, మతం లేని, ఆర్థిక సమానత్వం కలిగిన సమ సమాజం కోసం సిపిఐ కొనసాగుతోందని అధికారం లేనప్పటికీ, ప్రజల పక్షాన ఉండే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి. మురళీధర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న,ఏఐటియుసి రాష్ట్ర నాయకులు రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య,సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, రాజేశ్వరయ్య,శ్రీనివాసులు, గురుమూర్తి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో మోకాళ్లపై అర్ధ నగ్న ప్రదర్శన ప్రదర్శన

### పోరుమామిళ్ల ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన.

**పోరుమామిళ్ల జూలై 9 పల్లె వెలుగు** ఈరోజు రాష్ట్ర పిలుపుమేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అనే నినాదాలతో అర్ధ నగ్నంగా మోకాళ్లపై నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడుతూ కార్మికుల నాలుగు లేబర్ కోడుల రద్దు చేయాలని. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కనీస వేతనం 26,000. ఇవ్వాలని.అసంఘటిత కార్మికులైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనపంచాయతీ వర్కర్లు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనము ఇవ్వడంలో పూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన మండిపడ్డాడు. విద్యుత్తు కార్మికుల సవరణ పేరుతో కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం భవన నిర్మాణ కార్మికుల సమక్షేమ బోర్డు నుండి నిధులను తిరిగి జమ చేయకపోవడం దారుణం. అనివారన్నారు.ఆటో. అమాలి. తోపుడుబండ్ల కార్మికులకు సమక్షమే బోర్డు ఏర్పాటు చేయాలని చేతివ ృత్తులైనటువంటి కమ్మరి. కుమ్మరి. వడ్రంగి రజక నాయి బ్రాహ్మణ తదితర కార్మికుల కుటుంబా లు బ్రతికే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. దేశంలో నరేంద్ర మోడీ మూడవసారి అధిక మెజారిటీ పొందడం వలన కార్మికుల జీవితాలు నాశనమయ్యాయి. అని




వారన్నారు. నాలుగు లేబరు కోడులను తీసుకొచ్చి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడడం సరైన పద్ధతి కాదని మోకాళ్లపై నిరసన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శిసఫా, అధ్యక్షులుపీరయ్య,కేశవ, నాగేష్,వంశి,నరసింహులు ,వెంకటేశ్వర్లు,చంద్ర, రామసుబ్బయ్య,శ్రీనివాసులు,ఓబులేసు విశ్వా సమ్మబాలమ్మ, జ్యోతి,ఆటో, హమాలితోపుడుబండ్లు,ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజనం తదితరులు భారి ఎత్తున పాల్గొన్నారు.

## సమస్య తెలిసింది అంటే ఆయన ముందు ఉంటాడు అంతే. 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు సచివాలయం సమీపం లో మంచి నీటి పైపులైన్ లీకేజీ ఆయి దాదాపుగా 5రోజులు అయ్యిన అధికారులు ఎవ్వరు కూడా పట్టించుకునే పాపాన పోలేదు అని అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు అని విషయం ఇంచార్జ్ బుగ్గరాముడు తెలుసుకున్నారు. వెంటనే స్పందించి రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం బి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం బి.ఫిరోజ్ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ కి సదరు విషయాన్ని తెలియపరచి వెంటనే మున్సిపల్ సిబ్బంది ద్వారా పైపులైన్ లీకేజీ పనులు రేపేరి చేపించడం జరిగింది అని ఆయన అన్నారు.అక్కడ ఉన్న స్థానిక ప్రజలు తెలుగుదేశం పార్టీకి క ృతజ్ఞతలు తెలియజేసీ ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

# ఖరీఫ్ లో సాగు చేసిన పలు పంటలకు పసల్ భీమా చేసి రైతులు

## ధీమాగా ఉండాలి అన్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి.

**ముద్దనూరు జులై 9 పల్లె వెలుగు** దేనేపల్లి గ్రామం పొలం పిలుస్తుంది కార్యక్రమము ముద్దనూరు మండలంలోని దేనేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులతో గ్రామ సభ సమావేశం నిర్వహించి వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.తదుపరి చిరుసంచుల పథకం క్రింద కంది,జొన్న,రాగి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పంట సాగు చేసే రైతులకు ఉచితంగా బయోమెట్రిక్ పద్ధతిలో డీ క్రిష్ యాప్ ద్వారా పంపిణి చేస్తామని తెలిపారు.రైతులకు ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు పంటల బీమా చేసుకునే అవకాశం ఉంది.కావున పంటలు సాగు చేసిన రైతులు ప్రీమియం డబ్బులు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.పంటల బీమా రైతుకు ధీమా అన్నారు.పసల్ భీమా ,రైతుకు రక్షణ కవచం లాంటిది అన్నారు.తదుపరి పసల్ భీమా కు సంబంధించిన కర పత్రాలను రైతులకు అవగాహన పొందే విధంగా ప్రదర్శించారు.కావున పంట సాగు చేసిన ప్రతి రైతు గడువు తేదీ లోగా ప్రీమియం డబ్బులు చెల్లించాలి అన్నారు.అలాగే పక ృతి వ్యవసాయ పద్దతులను అనుసరించి పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చును అన్నారు.తదుపరి రైతు రామక ృష?య్య పొలంలో సాగు చేసిన పచ్చి మిరప పంటను పరిశీలించి రసం పీల్చే పురుగుల నివారణకు




పసుపు రంగు జిగురు అట్టలను అమర్చే విధానము ను రైతుకు చూపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యమ్ పి టి సి.మెంబర్ యన్.వెంకట సుబ్బయ్య, మరియు పక ృతి వ్యవసాయ విభాగం సిబ్బంది మునిభూపాలుడు, రమణయ్య,శ్రీదేవి,యమున, పుష్పావతి గ్రామ రైతులు డి.గోపాల్ రెడ్డి,నాగేశ్వర రెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.

## ఏ ఐ టి యు సి, సి ఐ టి యు, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా ఈరోజు నంద్యాల పట్టణంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ నుండి గాంధీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు . అనంతరం నిర్వహించిన బహిరంగ సభ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పాల్గొని మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల శ్రమదోపిడికి గురి చేసే ప్రయత్నం మానుకోవాలని అన్నారు . బ్రిటిష్ కాలంలో పోరాడే ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానాన్ని వారి శ్రమను దోచుకునే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఏమాత్రం కల్పించలేదని అన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వారికి దారా దత్తం చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని అన్నారు. సంపదను స ృష్టించే కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన దాన్ని దాఖలు చేయడం లేదని అన్నారు. ఈ సమ్మెతో కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు , ఐఎఫ్టియు రైతు సంఘం నాయకులు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా మాజీ డిప్యూటీ సెక్రటరీ మురళీధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న , మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీ, ఓబులేసు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు రంజిత్, సెక్రెటరీ ప్రతాప్, ఉపాధ్యక్షులు శివ, సహాయ కార్యదర్శి మస్తాన్, సిఐటియు నాగరాజు, తోట మధులు, గౌస్, చౌడప్ప, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందుల్లేకుండా యూరియా పంపిణీ.



### ప్రైవేటు డీలర్లు యూరియా కొరత సృష్టిస్తే చర్యలు.. రసాయనిక ఎరువులు అధిక ధరలకు విక్రయించరాదు.. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.

**మహానంది, పల్లె వెలుగు** రైతులకు ఇబ్బందుల్లేకుండా యూరియాను పంపిణీ చేస్తామని,రసాయనిక ఎరువులు అధిక ధరలకు విక్రయించరాదని,ప్రైవేటు డీలర్లు యూరియా క ృత్రిమ కొరత స ృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని సహకార సొసైటీ ద్వారా రైతులకు పంపిణీ చేసే యూరియా నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతుల అవసరాల నిమిత్తం వారికి కావాల్సిన రసాయనిక ఎరువులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో అందజేస్తామని రైతులకు తెలపడం జరిగిందన్నారు. ఏ ప్రాంతానికి ఎంత మోతాదులో రసాయనిక ఎరువుల అవసరమో, దానిని బట్టి రైతులకు అన్ని సహకార సంఘాల ద్వారా అందజేస్తామని భరోసా ఇచ్చారు.ప్రైవేటు డీలర్లు యూరియా కొరత స ృష్టిస్తే వారిపై చర్యలు తప్పవని, రైతులకు ఇష్టం లేకుండా లింకు ప్రాడక్టులు ఇవ్వరాదని హెచ్చరించారు.డీలర్లు స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, రైతులకు బిల్లులు కచ్చితంగా ఇవ్వాలని, ఈ పాస్ మిషన్ ద్వారా ఎరువులు అమ్మాలన్నారు. యూరియా, డి ఏ పి, ఇతర రసాయనిక ఎరువులు రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంలో రైతులు అపోహలతో అదనపు నిల్వలు ఉంచుకోవద్దన్నారు. రైతులు తమ పంట పొలాల్లో అవసరమైన మేరకే రసాయనికి ఎరువులు వినియోగించుకోవాలని, వాటి పరిధి దాటి వినియోగిస్తే భూసారం తగ్గిపోవడంతో పాటు వాతావరణ కాలుష్యం, పర్యావరణ సమతుల్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సహకార సంఘ సొసైటీ సీఈవో వెంకటస్వామి, సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక హక్కులను హరించి వేసే, రైతాంగాన్ని దివాలా తీయించే మోడీ

# కార్పొరేట్ విధానాలను రద్దు చేసే వరకు పోరాడండి.




రుద్రవరం.పల్లె వెలుగు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ల ఆధ్వర్యంలో అంగన్వాడి, ఆశ, పంచాయితీ, ఆటో కార్మికులు మరియు రైతు వ్యవసాయ కార్మికులు బుధవారము రుద్రవరం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ నుండి అమ్మవారి శాల సెంటర్ వద్దకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ సభను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, నాయకురాలు కృపావతి సాహిన్ ,వసంత, రైతు సంఘం నాయకులు జి . శంకర్, ఆటో యూనియన్ నాయకులు గంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పారిశ్రామిక మరియు వ్యవసాయక రంగాలలోని కార్మికులు ,ఉద్యోగులు మరియు రైతులు ,కూలీలను దివాలా తీయించేవిగా, కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల ఆదాయాన్ని పెంచేవిగా ఉన్నాయని, కార్మికుల హక్కులకు నష్టదాయకమైన లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం తెచ్చిందని, వీటిని వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించడం మానుకోవాలని, స్కీం లలో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, రాష్ట్రంలో ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు ఆశ, అంగన్వాడీ లకు గుర్తింప చేయాలని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా %ౘ%2 ప్లస్ 50 ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు నిర?యించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్లతో నేడు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు కలిసి సమ్మె చేస్తున్నాయని అన్నారు. లేబర్ కోడ్ లు సంగం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందని, సమ్మె చేసే హక్కు లేకుండా పోతుందని, కార్మికులకు ఇచ్చే పిఎఫ్, ఈఎస్ఐ లు అమలు కావని, అన్ని విధాలుగా కార్మిక వర్గానికి రక్షణ లేకుండా పోతుందని అన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నేషనల్ ఫ్రేమ్ వర్క్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ విధానం వల్ల మద్దతు ధరల విధానం లేకుండా పోతుందని పంటల కొనుగోలు వ్యవస్థ మొత్తం కార్పొరేట్ కంపెనీల కోసం అవుతుందన్నారు. విత్తనాలు ,ఎరువులు మందులు అన్నీ కూడా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోయి రైతులు కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తాయని గిట్టుబాటు ధరలు లేక రైతాంగం మహాత్యం తెలియ చేసుకునే పరిస్థితి ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. అందుకే మోడీ ప్రభుత్వం




అనుసరిస్తున్న కార్మిక కర్షక విధానాలను రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని వారు రైతులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మోడీ విధానాల్ని తప్పకుండా అమలు చేస్తున్నదని రాష్ట్రంలో వివిధ రకాల సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు అందకుండా పోతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని, రైతులకు ఇస్తామన్న పెట్టుబడి సహాయం ఇవ్వడంలేదని, రైతాంగం పండించిన పంటను కొనే పరిస్థితి లేకుండా పోయిందని, ఉపాధి కూలీల పని దినాలు మరియు కూలీల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతున్నాయని కావున కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాల ను ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ,మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, పంచాయతీ వర్కర్లు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.

### వైద్యాధికారి డాక్టర్ .వెంకటరెడ్డి..



మహానంది, పల్లె వెలుగు ప్రజలందరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. వెంకట రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమలు ప్రబలకుండా ఇంటి పరిసరాల్లోని తొట్టెలు, నీటి డ్రమ్ములు, టైర్లు, ప్లాస్టిక్ డబ్బాల్లో నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు చెత్తాచెదారంతో ఉండరాదని, వర్షపు నీరు నిల్వ ఉండరాదని, మురికి నీటిలో వారానికి ఒకసారి ఇంజన్ ఆయిల్ చెల్లాలని తెలిపారు. ఇంటిపై ఉన్న నిటి ట్యాంకులకు మూతలు ఉంచాలన్నారు. ఇంటిలోని కూలర్లు, ఫ్రిడ్జ్‌లోని కప్పులలో నీరు వారానికి రెండు సార్లు నీటిని తీసివేయాలని, ప్రతి ఒక్కరి దోమతెరలు వాడాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఎల్. రమేష్ బాబు,సుధామణి, ఎం ఎల్ హెచ్ పి, ఆశాలు, పాల్గొన్నారు.




## కామేశ్వరి అమ్మవారికి ఆషాడ చీరె, సారే సమర్పణ..



మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి బుధవారం ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని మహానంది గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పుట్టింటి పట్టుచీర సారెను సమర్పించారు. ముందుగా మేళతాళాల నడుమ ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, వేద పండితులు రవిశంకర్ అవధాని, హనుమంత రాయశర్మలు ఘనస్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ కామేశ్వరి అమ్మవారికి పట్టుచీరలు, సారెలతోపాటు పసుపు కుంకుమలు, గోరింటాకు, గాజులు, సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో

### ఎమ్మెల్యే దస్తగిరి



సి బెళగల్ పల్లె వెలుగు జూలై 9 కూటమి విజయాలను తలుపు తట్టి గడపగడపకు వివరించడమే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు బుధవారం సి.బెళగల్ మండలం పలుకుదొడ్డి గ్రామంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దస్తగిరి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వృద్ధులను మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారు సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా మొదటగా రాష్ట్రంలో పింఛన్ల పండుగ నెలకొంది అన్నారు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందన్నారు ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళలలో ఆనందం వెల్లువిరుస్తుంది అన్నారు ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రాజు ధనుంజయ్ వీరన్న గౌడ్ పోలకల్ అమరనాథ్

## కోస్తా చట్టం కింద కేసులు నమోదు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 9: బండి ఆత్మకూరులో కొత్త చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ బుధవారం సాయంత్రం తెలిపారు. యువతను మత్తు పదార్థాల వలన కలిగే హానికర ప్రభావం నుండి రక్షించడానికి రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఐజిపి ఆర్కే రవి కృష్ణ? నేతృత్వంలో సిఫ్ క్యాంపస్ జోన్ మరియు పొగాకు రైతు విద్యాసంస్థల ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా విశితంగా ప్రత్యేకంగా ఆపరేషన్ చేపట్టబడిందని ఎస్ ఐ అన్నారు. ఆపరేషన్ లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఉత్తర్వుల మేరకు మెసేజ్ జగన్మోహన్ ఈగల్ సిబ్బంది సంయుక్తంగా ఆపరేషన్ లో పాల్గొన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో గల రెండు షాపులను కనిపెట్టి వాటిపై గొప్ప చట్టం ప్రకారం రెండు కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

**ఆస్తి కోసం దాడి** పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో ఆస్తి కోసం ఘర్షణ పడ్డారని ఎస్ఐ తెలిపారు. పార్నపల్లి కు చెందిన కారంపూడి సుబ్బరాయుడు అనే వ్యక్తిని కారంపూడి రామ సుబ్బారావు అతను ఫిర్యాదు జీవనాధారంగా ఉన్న అర ఎకర పొలం తన పేరు మీద రాసి ఇవ్వాలని గొడవ పడ్డాడని ఎస్ ఐ తెలిపారు. పొలం తన పేరు మీద రాసి ఇవ్వలేదని అక్కస్సుతో సుబ్బరాయుడు తలపై కొట్టగా రక్తాయమైందని ఫిర్యాదు మేరకు రామసుబ్బడు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

## ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం

### కల్లూరు తహశీల్దార్ కే ఆంజనేయులు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర చాలా కీలకమైందని కల్లూరు తహశీల్దార్ కే ఆంజనేయులు అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో రెండో రోజు భవనంలో బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగాఆంజనేయులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ చే బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బీఎల్‌వోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు తగిన సూచనలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.ఆంజనేయులు , డిప్యూటీ తహశీల్దార్ విషు? ప్రసాద్ , ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ వీఆర్వో సతీష్ చంద్ర, రామకృష్ణ?, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీలుగా నిలపాలి.

### ఎంపీడీవో వాసుదేవగుప్త ..




గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల (డి ఎల్ డి వో) సి.టి.శివరామిరెడ్డి (నంద్యాల డివిజన్ అభివృద్ధి శాఖ అధికారి ) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ లను అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలి పంచాయతీలో విధులు నిర్వహణలో పలు సూచన సలహాలు పలు అంశాలపై సూచనలు సలహాలు 17 అంశాల శీర్షికలపై శిక్షణ అవగాహన కార్యక్రమంలో వివరించారు. అదేవిధంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నందు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపిడిఓ వాసుదేవ గుప్తా సూచించారు. పంచాయతీ పురోగతి సూచికపై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, ఎస్ఎన్ఎమ్ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ %ౘ% 2023–2024 సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారు అన్ని గ్రామ పంచాయతీల్లో సాధించిన పురోగతిపై ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. బిఫోర్ పద్ధతి కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం ప్రజలకు క్షుణ్ణంగా వివరించే విధంగా అన్ని అభివృద్ధి రంగాలలో దూసుకెళ్లే విధంగా గ్రామపంచాయతీలో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఎం వెంకట సుబ్రహ్మణ్యం,డిప్యూటీ ఎంపీడీవో మహిధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంకన్న, వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏ.జ్యోతి, అన్ని గ్రామ పంచాయతీల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్లు అరెస్టు.... ఎస్సై మహమ్మద్ రఫీ.

### రూ 9,980 ల నగదు స్వాధీనం....



రుద్రవరం.పల్లె వెలుగు : మండలంలోని నక్కలదిన్నె గ్రామ సమీపంలోని లాలాయిపేటలో పేకాట ఆడుతున్న 6 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నక్కల దిన్నె గ్రామ సమీపంలోని లాలాయిపేట లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా పేకాట ఆడుతున్న ఎల్లాలప్ప ,జాన్ ,ధర్మతేజ, హరీష్, వెంకటరాముడు, రహీం లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి పేకాట ముక్కలు రూ 9,980 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## నేడు శాకాంబరీదేవిగా కామేశ్వరి అమ్మవారు..



మహానంది, పల్లె వెలుగు ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన కామేశ్వరీదేవి అమ్మవారికి గురువారం ఉదయం నుంచి ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శాకాంబరీదేవిగా అలంకారం చేయనున్నట్లుగా వేదపండితులు రవిశంకర అవధాని తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. బుక్కాపురం గ్రామానికి చెందిన కిశోర్, హైదరాబాద్ కు చెందిన రామ్మోహన్ రావు, జంగారెడ్డి,జయప్రకాష్ రెడ్డిలతోపాటు ఎల్నీనగర్ మార్కెట్ లోని పలువురు కూరగాయల వ్యాపారుల సహాయంతో 2 టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశా రన్నారు. వివిధ రకాల కూరగాయలు,పళ్లతో కామేశ్వరి అమ్మవారిని శాకాంబరీగా అలంకారం చేయడం జరుగుతుందని, అమ్మవారితో పాటు గర్భాలయం, అంతరాలయం అంతా ప్రత్యేకంగా అలంకరించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించగలరని తెలిపారు.

## రుద్రవరంలో ఘనంగా మౌలాలి స్వామి

### జియారత్ వేడుకలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరంలో బుధవారం మౌలాలి స్వామి జియారత్ వేడుకలు ఘనంగా జరిగాయి. మొహరం వేడుకలు ముగిసిన మూడవ రోజున మౌలాలి స్వామి జియారత్ వేడుకలు జరగడం సాంప్రదాయంగా వస్తుంది. ఈ వేడుకల సందర్భంగా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో మౌలాలి స్వామికి ఫతేహాలు నిర్వహించారు. అలాగే మౌలాలి స్వామి జియారత్ వేడుకల సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి మౌలాలి స్వామికి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. జియారత్ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణ




సి బెళగల్ పల్లె వెలుగు జూలై 9 ప్రతి గ్రామపంచాయతీ పురోగతి సుస్థిర సాధించేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాణమ్మ పిలుపునిచ్చారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక వర్షన్ 2.0 శిక్షణ కార్యక్రమం 2023 -24 ఆర్థిక ఏడాదికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు ఏఎన్ఎం లకు మండల్ లెవల్ ఆఫీసర్లకు ఇందులో భాగంగా పంచాయతీ యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశగా సంబంధించి గ్రామ మండల స్థాయిలో అభివృద్ధి ప్రగతికి సంబంధించి మొదలైన ప్రత్యేక అంశాలపై శిక్షణ పూర్తి చేశారు

# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆందోళన(సీఐటీయూ)

**గూడూరు పల్లె వెలుగు జూలై 9** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా గూడూరులో సిఐటియూ ఆధ్వర్యంలో 200 మంది కార్మికులతో భారీ ప్రదర్శన మరియు ఆందోళన చేపట్టడం జరిగింది ప్రదర్శన వాల్మీకి గుడి దగ్గర నుండి రాజా వీధి ఎమ్మార్వో కార్యాలయం, గొల్ల వీధి, కర్నూలు రోడ్డు, ద్వారా పాత బస్టాండ్ వరకు సాగింది, అనంతరం బస్టాండ్ సెంటర్లో సిఐటియు మండల నాయకులు ,వెంకటేశ్వర్లు, అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగేంద్రమ్మ, హమాలి యూనియన్ నాయకులు క ృప, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శేషమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతన్న, ఆటో యూనియన్ నాయకులు రాజు లు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై నిర్బంధాలు పెడుతూ రకరకాల చట్టాలను తీసుకొచ్చింది, దేశవ్యాప్తంగా సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలకు ఈ సమ్మెకు చాలా వ్యత్యాసం ఉన్నది, ఇతర 16 డిమాండ్లు ఉన్న అన్నిటిలోనూ లేబర్ కోడ్లను అడ్డుకోవడం ప్రధాన అంశం, లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులతో పాటు చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారు, ఇలాంటి పరిస్థితుల్లో లేబర్ కోడ్ లను అమలు చేస్తే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు పోతుంది, ప్రస్తుతం లేబర్ కోడ్లు అమలు కాకుండానే గత పది సంవత్సరాల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అనేక ప్రయోగాలు సాగిస్తున్నాయి,

లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులు చేసిన కష్టాన్ని కూడా కడుపుకి తినే అద ృష్టం లేకుండా పోతుంది, ప్రస్తుతం భారతదేశం అంతా ఎనిమిది గంటల పని విధానం అమలవుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం 12 గంటలు చేయాలని క్యాబినెట్లో నిర?యం చేస్తున్నది,ఇది చట్ట విరుద్ధమని, ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ఆశ, అంగన్వాడి, మున్సిపాలిటీ,

మధ్యాహ్న భోజనం, ఐకెపి,ఆర్పి, తదితర రంగాల కార్మికులపై రకరకాల యాప్ లు తీసుకొచ్చి పని ఒత్తిడి చేస్తున్నారు, సంఘటిరంగ కార్మికుల విషయానికొస్తే ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తే హమాలి కార్మికునికి, ఆటో కార్మికునికి సాయంత్రం ఇంటికి పోయేసరికి 500 రూపాయలు కూడా చేతికి రావడం లేదు, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల కుటుంబాలను పోషించలేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు,1990లో సుప్రీంకోర్టు అధ్యయనం చేసి స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి జీవో ఇస్తూ కార్మికులందరికీ 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని చెప్పింది, కనీసం అందులో సగం కూడా అందని కార్మికులు ఉన్నారు, ఏదో 10,000 ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేదులుకుంటున్నాయి, ప్రభుత్వాలు పదివేల రూపాయలు ఇచ్చి సంక్షేమ పథకాలు మీకు రావు అని తెగేసి చెప్తున్నారు, మరి కార్మికుల్లో పేదవాళ్ళు కనపడలేదా, ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గానికి అంతా తీరని అన్యాయం చేస్తూ బడా పెట్టుబడిదారులకు సబ్సిడీల రూపంలో రాయితీల రూపంలో వేల కోట్ల రూపాయలు వారికి దారా దత్తం చేస్తున్నారు, దేశంలో ఉన్నటువంటి జనాభాలో 90% జనం పేదవాళ్లే, అలాంటి పేదవాళ్ల గోడు పట్టించుకునే నాధుడే లేక పోతున్నారు, దేశంలో ప్రవేటీకరణ అతివేగంగా పెరుగుతా ఉంది కుబేరుల జాబితా పెరుగుతూనే ఉంది పేదల నిరుపేదలుగా మారుతున్నారు, ఈ దేశంలో రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు పెరుగుతున్నాయి ప్రతి మనిషి మీద వందల వేళలో అప్పు భారం ఉంది మరి దేశాన్ని పాలిస్తున్నటువంటి పాలకులు దేశం ఇంత అప్పుల్లో ఉంది అని ఒక్కసారైనా ఆలోచించారా లేకపోతే ఎంపీ అయినా ఎమ్మెల్యే అయినా మంత్రి అయినా ముఖ్యమంత్రి అయిన ఇంత అప్పు ఉంది అని ఒకరైన ఆత్మహత్య చేసుకున్నారా ఎవరు చేసుకోలేదు ఆత్మహత్యలు చేసుకుంది ఎవరు ? పంట పండలేదు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు అని రైతు ఆత్మహత్య చేసుకున్నాడు, చదువుకొని తల్లిదండ్రులకు భారమై ఉద్యోగం రాక నిరుద్యోగినైపోయాను అని చదువుకున్నవాడు ఆత్మహత్య చేసుకున్నాడు కుటుంబాలను పోషించే లేక అప్పుల బాధతోపేదవాడు ఆత్మహత్య చేసుకుంటున్నాడు ఇలా ప్రజలే ఆత్మహత్య చేసుకుంటున్నారే తప్ప ప్రజల కోసం దేశం కోసం








ఏ నాయకుడు ఆత్మహత్య చేసుకోలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలని ఈ సమ్మె నిర్వహించడం జరిగింది . ఇకనైనా ప్రభుత్వాలు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అక్రమంగా తెచ్చినటువంటి నాలుగు నల్ల చట్టాలను రద్దుచేసి కార్మికుల కనీస వేతనం 26,000 ఇచ్చి వారికి ఈ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, పని భద్రత కల్పించి కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా తీసుకోవాలని, వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు సుజాత, రత్నమ్మ, హమాలీ సంఘం నాయకులు నగేష్, మధు, ఆశ వర్కర్స్ నాయకురాలు గిరిజ, ముని రా బాను, మున్సిపల్ కార్మికుల నాయకురాలు మనోహరమ్మ, గుంతన్న, ఆటో కార్మిక సంఘం నాయకులు మారెప్ప, వలి, వివో ఏ సంఘం నాయకులు హొమంత్, ఆర్పీ సంఘం నాయకులు యశోద, సంధ్య, హమాలి, అంగన్వాడి, ఆశ, మున్సిపాలిటీ, ఆటో, వివో ఏ, ఆర్ పి,తదితర కార్మికులు పాల్గొన్నారు,

## దొడ్డనగిరి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**ఆదోని పల్లె వెలుగు జూలై 9** ఈ రోజు ఆదోని మండల పరిధిలోని దొడ్డనగేరి గ్రామం లో మాజీ శాసన సభ్యులు ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కె.మీనాక్షి నాయుడు అధేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు శివప్ప ఆధ్వర్యంలో సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమాన్నీ ఇంటి,ఇంటికి తిరుగుతూ వారికీ ప్రభుత్వ పథకాలు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, పింఛన్, వంటి పథకాలు వారి కుటుంబానికి అధిందా,లేదా తెలుసుకొని కరపత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ వీరేంద్ర, ఉప సర్పంచ్,58 బూత్ ఇంచార్జ్ హనుమేష్ యాదవ్,58 బూత్ కో కన్వీనర్ వినయ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## మౌలాలి స్వామి జియారత్ వేడుకలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి జియారత్ వేడుకలు ఘనంగా జరిగాయి. మొహరం పండుగ ముగిసిన మూడు రోజులకు మౌలాలి స్వామి జార్తుల వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ వస్తుంది. పీర్ల చావిడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మౌలాలి స్వామి పీరుకు దట్టీలు, పూల సూచికలు, గొడుగులు, ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా మౌలాలి స్వామి జిహారత్ వేడుకల సందరరేగా, గాజులపల్లె టిడిపి నేత గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి దంపతులు మౌలాలి స్వామికి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే ప్రభుత్వ పతనం ఖాయం

## కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిక. మిడుతూరు మండల కేంద్రంలో 190 మంది కార్మిక రైతు ఉద్యోగులతో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం.

దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చెన్నకేశవ గుడి నుండి సచివాలయం వరకు భారీ ర్యాలీగా 190 మంది కార్మిక ఉద్యోగ కర్షక ప్రజలతో నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు నరసింహ నాయక్ ఆధ్వర్యంలో మరియు కార్మిక సంఘాలు సంఘీభావం తెలపడం జరిగింది. అంగన్వాడి యూనియన్ మండల నాయకులు వసంత లక్ష్మి, రామ చిన్నమ్మ, పాల్గొని వారు మాట్లాడుతూ కార్మికులను నయా బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స్కీమ్ వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం26000 ఇవ్వాలని ఇప్పటికే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కమ్యూనిస్టు పార్టీలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని మీరు చేసేటువంటి పోరాటాల్లో భవిష్యత్తులో ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొని మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అందుకోసం కార్మికులు చేపట్టే ఉద్యమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని 2017లో నుండి నిలిచిపోయిన టీఏడీలను తక్షణమే అమలు చేయాలి, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ సంస్థలను పనిచేస్తున్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా చూడాలని మా యొక్క డిమాండ్లు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని గడివేముల పాత బస్టాండ్ నుండి అనుబంధ సంస్థలతో ర్యాలీగా నిర్వహించి గడివేముల తాసిల్దార్ వెంకటరమణ గారికి డిమాండ్ సంబంధించిన కరపత్రాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ అంగన్వాడీ మధ్యాహ్నం భోజనం కార్మికులు హమాలీ కార్మికులు ఆటో కార్మికులు వివో ఏ కార్మికులు వీఆర్ఏ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు సమీపంలో మత్తు పదార్థాలు యిస్తే కేసులే : సీఐ దస్తగిరి బాబు :




**శిరివెళ్ళ : పల్లె వెలుగు–** జిల్లా ఎస్పీ. ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలకు 100 మీటర్ల పరిధిలో లోపు ఉన్న కిరాణా షాపులను పాన్ షాపులను తనిఖీ చేశామని సీఐ దస్తగిరి బాబు తెలియజేశారు. సీఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ స్కూలు కాలేజీలకు 100 మీటర్ల పరిధిలోపు ఉన్న కిరాణా షాపులలో పాన్ షాపులలో ఎలాంటి మత్తు పదార్థాలు కానీ లిక్కర్ సారా గంజాయి బీడీ సిగరెట్లు అమ్మకూడదు అని అలా అమ్మిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అలాగే బీడీ సిగరెట్లు గుట్కా మత్తు పదార్థాలు అమ్మ రాదు అని తెలుపుతూ ఈరోజు శిరివెళ్ళ –సీఐ దస్తగిరి బాబు మరియు పోలీస్ సిబ్బంది కలసి స్కూల్ పరిసర షాపులను తనిఖీలు చేయగా తనిఖీలలో ధూమపానం గుట్కా పాన్ మసాలా షాపు యజమానులకు సి ఓ పి టి ఏ చట్టం ద్వారా జరిమానా విధించడం జరిగిందన్నారు.

# ఆరు అడుగుల పూరిగుడిసె కథ





**ఆలేరు జూలై 9 పల్లె వెలుగు** ఆరు అడుగుల పూరిగుడిసెలో...! టప్ాే.టఫ్ఫ్..టఫ్ఫ్ పడుతు వస్తున్నా వస్తున్నా అని చెపుతుంది వాన చినుకు.. కానీ ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల పూరిగుడిసెలో...! వర్షం రాకతో పిల్లలను నా రెక్కల మాటున ముడుచుకొని కూర్చోండి నిద్ర పోతుంటే... ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల పూరిగుడిసెలో...! గంజి నీళ్ల ముంత కూడా వర్షపు నీటిలో పడవలా తెలియాడుతుంటే... ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల పూరిగుడిసెలో...! ఉరుముల శబ్దాలతో పిల్లల ఆకలి కేకలు శ ృతి

కలుపుతుంటే... ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల పూరిగుడిసెలో...! మృత్యువుతో పోరాడుతున్న పెనిమిటి వర్షము చినుకులో తడిసి ముద్దయి గజగజ వణుకుతూఉంటే... ఎక్కడని పడుకోను కన్నాలున్న ఆరు అడుగుల పూరిగుడిసెలో...!అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు గ ృహాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఇళ్ల పథకం అమలు చేస్తున్నందులకు అభినందనలు తెలుపుతూ.. ప్రభుత్వం ఇళ్ల పకథం ద్వారా అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని కోరుకుంటూ... రచన ??మంజుల పత్తిపాటి. మాజీ డైరెక్టర్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ . యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218

## గ్రామపంచాయతీ లో అసిస్టెంట్ గా పనిచేసిన సుబ్రహ్మణ్యం ప్రమోషన్ పై బదిలీ

### సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ లక్కాకుల సాలమ్మచంద్ర, ఈవో అశ్విని కుమార్.




**శిరివెళ్ళ:– పల్లె వెలుగు–** స్థానిక మండల పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర పంచాయతీ సెక్రటరీ అశ్విని కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక మండల కేంద్రంలో ని గ్రామ పంచాయతీ యందు జూనియర్ అసిస్టెం ట్ గా10 సంవత్సరాల నుండి సేవలం దించిన సుబ్రహ్మణ్యం ప్రమో షన్ పై వెళు తున్న ఈ సంద రరేగా జనసేన పార్టీ నాయ కులు పెసరాయి చాంద్ భాషా, వార్డు మెంబర్ ముల్లా అన్వర్ బాషా ,మరియు సచివాలయ సిబ్బంది ,శానిటరీ సిబ్బంది, తదితర సహచర ఉద్యోగులు అందరూ ఘనంగా సన్మానించారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు

గత పదేళ్ల పాలనలో క ృషా? జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేసేందుకు జరిగిన కుట్ర అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్లే రాష్ట్రం తన హక్కులను కోల్పోయిందని ఆయన విమర్శించారు. బుధవారం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో నీటిపారుదల ప్రాజెక్టులపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందరరేగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. “ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే, కృషా? జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా దక్కేది.

## 12,238 మంది అన్నదాత సుఖీభవ కు అర్హులు: ఏవో సుధాకర్:




**శిరివెళ్ళ : పల్లె వెలుగు** – మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల అన్నదాతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందించబోయే అన్నదాత సుఖీభవ పథకానికి 12,238 మంది అరుపుల జాబితాలో ఉన్నారని బుధవారం నాడు–మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. అర్హుల జాబితా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మరియు ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో ప్రకటించడం జరిగిందని ఎవరైనా రైతులు జాబితాలో తమ పేర్లు లేకుంటే తక్షణమే వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని రైతు సేవ కేంద్రాలలో గాని సంప్రదించాలని వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేదీ లోపు సుధీర్ జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు..

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లాకు రాక!



**రాయచోటి జులై 9 పల్లె వెలుగు** రాయచోటి, జూలై 9: గౌ.రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ఉదయం 11 గంటలకు అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం కె. రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని, అనంతరం ప్రజలకు మంత్రి క్యాంపు కార్యాలయం నందు అందుబాటులో ఉంటారని, మరియు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారని ,ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని మంత్రి కార్యాలయం వారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

# రెండవ బ్యాచ్,50మంది బిఎల్ ఓలకు శిక్షణ తరగతులు





**కె.ఆంజనేయులు,కల్లూరు తహసీల్దార్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు గౌరవ కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి మరియు 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం,ఈ ఆర్ ఓ ఆదేశాల మేరకు పాణ్యం నియోజకవర్గం,కల్లూరు మండలం, బిసి స్టడీ సర్కల్ లో బుధవారం రెండవ బ్యాచ్,బిఎల్ ఓలకు శిక్షణ తరగతులు జరిపినట్లు కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం జులై, 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఐదు బ్యాచ్ లుగా కొనసాగుతుందని తెలిపారు.అనంతరం ఎఈఆర్ ఓ,తహసీల్దార్ లు శిక్షణ కార్యక్రమం ప్రారంభించి,ఆన్ లైన్ లో అస్సెస్మెంట్ పరీక్ష నిర్వహించారు. సంబంధిత 50మంది బిఎల్ ఓలను సర్టిఫికెట్ లు మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విష? ప్రసాద్,ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనురాధ,సూపర్ వైజర్ లు,బిఎల్ ఓలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 9** ఎమ్మిగనూరు పట్టణంలోని 29వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్థానికులతో సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సత్వర పరిష్కారానికి హామీ ఇచ్చారు. కూటమి ఏడాది పాలనా విజయాలను ప్రజలకు వివరించారు. పథకాలు, కార్యక్రమాలపై వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనాల నిర్మాణానికి స్థలం పరిశీలన



**సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడి**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 9** ఎమ్మిగనూరుకు సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు పట్ల భవనాల నిర్మాణానికి న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జ్యూడిషల్ వ్యవస్థ అత్యంత ముఖ్యమైనదని, శాశ్వత భవనాలు నిర్మాణానికి మూడు చోట్ల స్థలాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాడు నా తండ్రి మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి కోర్టు నేటి వరకు కొనసాగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్



అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా, సీనియర్ న్యాయవాదులు లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, న్యాయవాదులు రామక ృష? నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..

## నీలం మధు ముదిరాజ్..

**పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పలువురికి చెక్కులు అందజేత..**

**ఏడాది కాలంలో వెయ్యి కోట్లకు పైగా నిధులు సీఎంఆర్ఎఫ్ కొరకు వెచ్చించిన ఘనత రేవంత్ అన్న ఆధ్వర్యంలోనీ కాంగ్రెస్ సర్కార్ ది - నీలం..**



**మెదక్ జులై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి ఆదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులు గుమ్మడిదల మున్సిపాలిటీ, మండలం - కానుకుంట - ఎల్లబోయిన రాములు 1,04,000,అన్నారం - చింతగడ్డి సువర? 55,000,మంబాపూర్ - కంజర్ల శ్రీనివాస్ 60,000, పటాన్ చెరు మండలం రుద్రారం - పి. శమంతా 1,09,000,మొత్తం రూ 3,28,000/- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తు వెయ్యి కోట్లకు పైగా నిధులను సీఎంఆర్ఎఫ్ కొరకు వెచ్చించదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### యూరియా కొరతపై రైతులను అడ్డంకులకి లోనవుతున్న పరిస్థితిపై

# కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బీసీ సెల్ అధ్యక్షుడు టి. మురళి నాయుడు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 9** ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు టి. మురళి నాయుడు రైతులకు యూరియా అందకపోవడం, ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు అవసరాలకు అత్యంత కీలకమైన యూరియాను కూలంకషంగా, సమయానికి సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థానికి రైతులను బలిగా చేస్తున్నదని విమర్శించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ %--% "ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇటీవల నియమితులైన మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని అర్హతలేకుండా కేవలం పార్టీ వారసత్వానికి నిదర్శనంగా ఒక వ్యక్తికి కేటాయించారు. ఆయనే ఇప్పుడు యూరియా లారీలను తన సొంత గోదాంలో దాచిపెట్టి, రైతులకు అందకుండా చేస్తూ గిరాకీ కొరకు అక్రమంగా నిల్వ చేస్తూ, రైతుల నిండు హ ృదయాన్ని దెబ్బతీయడం దారుణం" అని అన్నారు. రైతులు పొలాల్లో సాగు పనులకు వేచి చూస్తుండగా, మార్కెట్ యార్డ్ చైర్మన్ వ్యక్తిగత లాభాల కోసమే యూరియా నిల్వ చేస్తుండటంపై, అధికారులు గాఢంగా ద ృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాత్రం ఈ రకమైన పరిస్థితులు ఒక్కసారి కూడా రాలేదన్నారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందేవని గుర్తు చేశారు. అంతేకాకుండా "తొలిరోజు నుంచే రైతును దేవుడిగా కొలిచిన వైఎస్సార్ వారసత్వాన్ని శ్రీ జగన్ మోహన్ రెడ్డి కొనసాగించారు. రైతు భరోసా, పంటల సబ్సిడీలు, విద్యుత్ రాయితీలు, రుణ మాఫీలు వంటి అనేక పథకాలు ద్వారా రైతు జీవితంలో వెలుగులు నింపారు. అలాంటి సంక్షేమ పాలన తర్వాత వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం రైతులను మళ్లీ చీకటిలో నెట్టేస్తోంది" అని అన్నారు. ఇలాంటి పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని మురళి నాయుడు పిలుపునిచ్చారు. ఆయన నేత ృత్వంలో ఎమ్మిగనూరులో రైతులతో జరిగిన సమావేశంలో రైతులు



మునిస్వామి, ఈరన్న, రంగస్వామి, శంకరయ్య, హనుమంతు, రామానుజులు తదితరులు పాల్గొని తమ అసంత ృప్తిని వ్యక్తపరిచారు. యూరియా లేక పంటలు విత్తకుండా ఆగిపోతున్నాయని, పరిస్థితి మరింత బిగుతుగా మారేలోపు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం కేవలం మాటల్లో కాకుండా నడవికలో చూపాలి" అనే పాఠాన్ని ఈ ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని టి. మురళి నాయుడు హెచ్చరించారు.

## నేడు సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు

## మహా అన్నదానం

## ముఖ్యఅతిథులుగా హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు

**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో నేడు గురువారం గురు పౌర?మి వేడుకలు నిర్వహించనున్నారుఉదయం ప్రభాత సేవ కాగడ హారతి ఉ 6:00 గంటలకు శ్రీసాయినాథునికి మంగళస్నానం- సంస్థానపూజ. మహాన్యాస పూర్వక ఏకాదశి, రుద్రాభిషేకము, అష్టోత్తర శతనామార్చన,సహస్రనామార్చనలుమధ్యాహ్నం 12 గంటలకు ఆరగింపు మధ్యాహ్న హారతి, తీర్థప్రసాద వితరణ మద్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ.సాయంత్రం 6:15సంధ్య హారతి 8:45గలకు శేజ హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. గురు పౌర?మి వేడుకలకు ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మా దంపతులు హాజరుకానున్నట్లు అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





# కార్మికుల గోడు పట్టించుకోని మోడీ




**కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలనీ**

**వినూత్న ప్రదర్శన,,,,,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 9**== కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఏఐటీయూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం నుండి వినూత్నంగా మోడీ వేషంతో,కార్మికుల గొంతులకు తాళ్లు బిగించే ప్రదర్శనతో భారీ ప్రదర్శనతో బయలుదేరి అంబేద్కర్ సర్కిల్ మీదుగా సోమప్ప సర్కిల్లో చేరుకుని భారీ ధర్నాచే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమకి ముఖ్య అతిథులు ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి, తిమ్మా గురుడు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం నాయకులు పంపన్న గౌడ్, రాజు,సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటిష్ కాలం నాటి చట్టాలు సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నరాని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును హరిస్తు 10 గంటలు పనికి పెంచారని అగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి, సెక్యూరిటీ ,స్కీం కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాలు తీసుకొచ్చి భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీరేష్,దాదావలి,జబ్బర్, మాలిక్, నరసింహారెడ్డి, సమీయుల్లా, ప్రతాప్,శివ,ఎల్లప్ప,ఏసోప్, నాగ శిరోమణి, ఈరమ్మ, నరసింహారెడ్డి, వెంకటలక్ష్మి,క ృష?వేణి, మల్లికార్జున గౌడ్,కాజా, కిరణ్, మల్లారెడ్డి, నరసింహులు,తో పాటు వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పట్టణ ప్రజలను ఆకట్టుకున్న వినూత్న ప్రదర్శన** మోడీ కార్మిక హక్కులను కాల రాస్తూన్న విధానాన్ని ప్రదర్శన రూపంలో చేపట్టి నరేంద్ర మోడీ ఫ్లెక్ ను ధరించి కార్మికుల గొంతులకు ఉరితాడు వేసి నరేంద్ర మోడీ చేత పట్టుకునే విధానాన్ని ప్రజలు ఎంతో ఆకట్టుకుందనీ ఈ పద్ధతిలో కార్మికులను మోడీ ప్రభుత్వం హింసిస్తుందని వారు తెలిపారు.



## కేసీఆర్, జగన్‌పై మరోసారి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

మాజీ ముఖ్యమంత్రులు కె. చంద్రశేఖర్ రావు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మధ్య ఉన్న అనుబంధం కారణంగా తెలంగాణకు పూడ్చలేని నష్టం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. క ృష్ణా? జలాల విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర?యాలు రాష్ట్ర రైతాంగానికి మరణశాసనంగా మారాయని ఆయన ఆరోపించారు. బుధవారం క ృష్ణా? జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. "బేసిన్లు, బేషజాలు లేవంటూ కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని క ృష్ణా?, పెన్నా బేసిన్లకు తరలించి రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పారు. ఇందులో భాగంగా జగన్‌కు సలహాలు ఇవ్వడమే కాకుండా, టెండర్లు, జీవోల విషయంలోనూ సహకరించారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చిన నీటిని వచ్చినట్లే ఒడిసి పట్టుకోవాల్సింది పోయి, ఏపీకి వెళ్లాక చివరిలో తీసుకోవడం వల్ల తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని ఆయన అన్నారు. తుంగభద్ర, క ృష్ణా? జలాలు మొదట గద్వాలలోని జూరాలకు వస్తాయని, అక్కడే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ప్రాజెక్టులకు నీటిని తరలించి ఉంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదని రేవంత్ అభిప్రాయపడ్డారు.

# ప్రజారోగ్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి





## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి :** ప్రజారోగ్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆర్టికల్ - 275(%×%) నిధులు రూ.14 లక్షలతో ప్రైమరీ హెల్త్ సెంటర్లో నూతనంగా నిర్మించిన బర్త్ వెయిటింగ్ గదిని కూడా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సీఎం గా బాధ్యతలు చేపట్టిన తరువాత మునుపెన్నడూ లేనివిధంగా ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, ఆసుపత్రులకు నిధుల కేటాయింపులు, నియామకాలపై దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని వివరాలను సక్రమంగా రికార్డులో రోజు వారిగా నమోదు చేయాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు.

**భీమ్ ఘనపూర్ చెరువు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే..**

భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలోని భీమ్ ఘనపూర్ చెరువు నీటిని దిగువన ఉన్న పంట పొలాలకు నీటిపారుదల శాఖ ఈఈ ప్రసాద్ ఇతర అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై విడుదల చేశారు. ముందుగా అక్కడ తూము వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, చెరువులోకి పూలు చల్లారు. అనంతరం తూము గేట్ వాల్వ్ ను తిప్పి కిందికి నీటిని వదిలారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

**ప్రవీణ్ కు బర్త్ డే విషెస్ తెలిపిన ఎమ్మెల్యే..** భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరి ప్రవీణ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రవీణ్ ఇంటి వద్ద ఎమ్మెల్యే శాలువా కప్పి, కేకు కోసి విషెస్ తెలిపారు. ప్రవీణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.





## తెలంగాణ ఆర్ఎంపి,పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యల పైన వినతి పత్రం అందజేసిన జిల్లా కమిటీ నాయకులు



**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గ్రామీణ ఆర్.ఎం.పి వైద్యుల పైన జరుగుతున్న డిఎం అండ్ హెచ్ ఓ మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మరియు తెలంగాణ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా ప్రథమ చికిత్స కేంద్రాల పైన దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపైన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి దాడులను నివారించవలసిందిగా కోరడం జరిగినది. అదేవిధంగా ఆర్ఎంపి,పిఎంపీల గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎంపి సమస్యల పైన లోతుగా విశ్లేషణ చేసి అన్ని విధాల ప్రభుత్వం మీకు అండదండలుగా ఉన్నది అని చెప్తూ ఆగిపోయిన శిక్షణ పూర్తి చేసి మీకు తగు న్యాయం చేస్తామని చెప్పి మాట ఇవ్వడం జరిగినది. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ కోసం అతి త్వరలో భూమి పూజ కార్యక్రమం చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి మాట ఇవ్వడం జరిగినది. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ జనరల్ సెక్రెటరీ బాలరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్ల రాజు జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, మరియు రఘు, మరియుఅశోక్ , ఎథిక్స్ కమిటీ చైర్మన్ రమణ,భూపాల్ పల్లి అర్బన్ అధ్యక్షులు రమేష్ కార్యదర్శి చారి, జిల్లా సీనియర్ నాయకులు చారి, సీనియర్ వైద్యులు మోహన్ రెడ్డి రూరల్ అధ్యక్షులు అశోక్ రెడ్డి టేకుమట్ల అధ్యక్షుడు భాస్కర్ , కార్యదర్శి రంజిత్, జిల్లా నాయకులు రవీందర్,రేగొండ అధ్యక్షులు శ్రీధర్, జిల్లా సీనియర్ కుమార్ చిట్యాల అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్, రాజు, సీనియర్ నాయకులు నాగేందర్, స్వామి, గోరికొత్తపల్లి అధ్యక్షుడు శ్యామ్, మొగుల్లపల్లి అధ్యక్షులు భద్రయ్య, సీనియర్ వైద్య మిత్రులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారుల దాడులు.. రెండు లారీలు,జేసీబీ సీజ్

**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** రేగొండ మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక డంప్ చేసి మరోచోటుకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను, ఒక జేసీబీ ని విజులెన్స్ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం%ా% బుధవారం రేగొండ మండల కేంద్రంలోని పరకాల %--% భూపాలపల్లి జాతీయ రహదారి చెక్ పోస్ట్ వద్ద ఇటుక బట్టి వెనకాల ఇసుక డంపులు చేసి అక్కడి నుండి ఇతర ప్రదేశాలకు తరలించేందుకు జెసిబితో మండలానికి చెందిన లారీల్లో లోడ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి రెండు లారీలు, ఒక జేసీబి నీ పట్టుకుని రేగొండ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇసుక డంపులు సీజ్ చేసి రెండు లారీలు, జేసీబీ ని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.



## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండల కేంద్రంలో బుధవారం బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరులో 90% విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నవారు. కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక మరియు ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూల్స్ కు తీసుకెళ్లాలి. దీని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుంది. చదువుపై మరింత శ్రద్ధ పెడతారు. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి.కొంత మేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది. తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ లకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల ధర్నాలు రాస్తారోకాలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన విధంగానే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.

## కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీజిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** టేకుమట్ల మండల కేంద్రంలో వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ సమ్మెలో ఆశా కార్యకర్తలు ఆటో కార్మికులు అమాలి కార్మికులు పాల్గొని సంపూర?ంగా సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగిందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 12 గంటల పని దినాన్నితక్షణమే ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మికులకు ఆటో కార్మికులకు అమాలి కార్మికులకు అసంఘటితరంగా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ స్కీం వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నూతన విద్యా విధానం రద్దుచేసి అందరికీ ఉచిత విద్యను అందించాలని 12 గంటల పని దినాన్ని తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలో ఎనిమిది గంటల పని దినాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు.



## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సిఐటియు బందు సాయిలు,ఏఐటియుసి కొరిమి రాజ్ కుమార్,టిబిజికేఎస్ సమ్మయ్య, ఐఎన్టియుసి మధుకర్ రెడ్డి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజున ఒక బిఎంఎస్ తప్ప అన్ని రకాల కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొనడం ఆనందించదగ్గ విషయమని, ఈ సమ్మె కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారని,సార్వత్రిక సమ్మె కార్మిక సంఘం అని చెప్పుకునే బి ఎం ఎస్ కార్మిక సమ్మెలో పాల్గొనకుండా ఇది రాజకీయ సమ్మె అంటూ కుంటి సాకులు చెప్పడం కార్మికులకు ద్రోహం చేయడమేనని పనిగంటలు 8 నుండి 10 గంటలకు అవసరమైతే 12 గంటలకు పెంచుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడులలో, రాష్ట్ర ప్రభుత్వం జీవో 282 ద్వారా చెబితే వారానికి 48గంటలు దాటదని బిఎంఎస్ చెప్పడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం.. వారానికి 48 గంటలు దాటితే ఓవర్ టైం పేమెంట్ వస్తుందని చెప్పారే తప్ప వారానికి 48 గంటలు మాత్రమే పనిచేయాలని కానీ, వారానికి మూడు రోజులు సెలవులు ఇస్తారని కానీ లేబర్ కోడ్ లలో ఎక్కడా చెప్పలేదని సత్యం కండ్లున్న ఈ కబోధులకు కనబడటం లేదా అని సిఐటియు ప్రశ్నిస్తుంది.

## ఓపెన్ స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాల చేత మధ్యలో బడిమానేసిన వారు పదో తరగతి, ఇంటర్ ఫెయిల్ వారికి మళ్లీ చదువుకునే అవకాశం కల్పించడానికి సార్వత్రిక విద్యను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. 2025- 26 విద్యా సంవత్సరం గాను ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు జులై 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని వెల్లడించారు. ఇందు కోసం రికార్డు షీట్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఇంటర్ అడ్మిషన్ కోసం పదవ తరగతి టీసి, మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. .ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన అర్హత పత్రాలు మిగతా అన్ని బోర్డులు అందిస్తున్న అర్హత పత్రాలకు సమానమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిరపే దినోత్సవం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో చిట్యాల పట్టణ అధ్యక్షుడు బుర్ర అభిజ్ఞ గౌడ్ ఆధ్వర్యంలో ఎబివిపి జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం అభిజ్ఞ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని 1949లో నలుగురి విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ బుధవారం అన్ని యూనివర్సిటీలలో కళాశాలలో అత్యధికంగా సభ్యత్వం ఉన్నటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీ పని దేశం ధర్మం కోసం పనిచేసే విద్యార్థి సంఘం జాతీయ భావాలు కలిగినటువంటి విద్యార్థి సంఘం ఎబివిపి అని వారు అన్నారు.

## ఘనంగా ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండలంలోని చల్లగరిగే గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐకెపిసిసి రమణాదేవి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా బుధవారం రోజున చల్లగరిగ గ్రామంలోని సింధు మహిళా సంఘంలోని మొదటి లీడర్ అయిన సంత పూరి భాగ్యను ఆదర్శ మహిళగా ఎంపిక చేసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా బుధ వారం రోజున ఘనంగా సన్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈమె మహిళా సంఘం ద్వారా తీసుకున్న రుణాల ద్వారా అభివృద్ధి చెంది గ్రామంలోని మహిళలందరికీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు, ఈమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క మహిళ అభివృద్ధి చెందాలని అన్నారు. అలాగే 60 సంవత్సరాలు నిండిన మహిళలను, సంఘంలో చేర్పించాలని అలాగే 15 నుండి 18 సంవత్సరాల లోపు అమ్మాయిలను కుడా సంఘాలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐకెపిసిసి రమణాదేవి , గ్రామైక్య సంఘం ప్రతినిధులు మరియు వివో ఏ తడక శ్వేత మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ దర్వాజా అమ్మవారిని దర్శించుకున్న :టిపిసిసి అధ్యక్షులు



**హైదరాబాద్ జులై 09 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన చారిత్రాత్మక లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయాన్ని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 11నుండి ప్రారంభం కానున్న లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఆలయానికి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్ ను ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ బి.మారుతీ యాదవ్,మాజీ చైర్మన్లు కె.వెంకటేష్, కె.విషు? గౌడ్,కన్వీనర్ జి.అరవింద్ కుమార్ గౌడ్ లు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పోచమ్మ దేవాలయానికి సహకారం

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,-ఉప్పల వెంకటేష్ అన్నగారు



**కల్వకుర్తి జూలై 09 (పల్లెవెలుగు దినపత్రిక)** ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం కి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరగా వెంటనే దేవాలయ నిర్మాణం కోసం 75 బస్తాల సిమెంట్ ని అందించిన ఉప్పల వెంకటేష్ అన్న గారికి తర్నికల్ గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సురేష్ గౌడ్ , వర్కాల దేవయ్య, పేర కృష? ,గుండాల రాము తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు, దివ్యాంగులకు చేతి కర్రలు సాయం




**జూలై 9 పల్లె వెలుగు దినపత్రిక** కీసర మండల పరిధిలోని లుర్దు మాత దివ్యకరుణ అనాధ వ ృద్ధాశ్రమంలో వికలాంగులు, వ ృద్దులకు చేతి కర్రలు, స్టాండ్లను కీసరగుట్ట ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యుడు కీసర ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రెటరీలతో కలిసి వారికి అందజేశారు. అనంతరం వారితో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని తెలిపారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా నా ద ృష్టికి తీసుకురావాలని, సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఆశ్రమం నిర్వాహకులు, వ ృద్ధులు, వికలాంగులు ఆయనకు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుడుం ఆగమయ్య, ఆల్ రౌండర్ ఆర్.సి.యం ప్రకాష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ కి అతి ఉత్కృష్ట సేవా పథకం.



**భూపాలపల్లి జూలై 09 పల్లె వెలుగు (ప్రతినిధి):** గత 34 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అందించే అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు.పోలీసు శాఖలో 1991లో ఎస్సైగా ఎ%ఉ%పికయిన నరేష్ కుమార్ అంచెలంచెలుగా ఎదిగారు. 2006లో సీఐగా పదోన్నతి పొందారు. 2017లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది,మహబూబాబాద్, మామునూర్ ఏసీపీ గా విధులు నిర్వర్తించారు. 2023 లో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు, తాజాగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నారు. సమర్థవంతమైన ఇన్వెస్టిగేషన్ తో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా క ృషి చేయడంతో నరేష్ కుమార్ ని ప్రభుత్వం ఈ పథకానికి ఎంపిక చేసింది.ఇంతకు ముందు నరేష్ కుమార్ సేవా పథకం, కఠిన సేవా పథకంతో పాటు, ప్రెసిడెంట్ గ్యాల%ఈ%టరీ మెడల్ ను అందుకున్నారు. తాజాగా అతి ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన అదనపు ఎస్పీ నరేష్ కుమార్ గారిని జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అభినందించారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం





## నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్

**కల్వకుర్తి జూలై 9 (పల్లె వెలుగు దినపత్రిక):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలు నిర్వహించారు సౌమ్య గారి తోని జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగరకార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ దేశంలో 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ప్రొఫెసర్ చే ప్రారంభమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలో కొన్ని లక్షల సభ్యత్వంతో విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక విద్యాసంస్థ ఏబీవీపీ నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల సెంటర్లలో మరియు ప్రతి హై స్కూల్ సెంటర్లో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా భారతదేశానికి స్వతంత్రం 1947లో రావడం జరిగింది దానికంటే ముందు దేశం కోసం స్వతంత్రం కోసం జాతీయ జెండా కోసం కొన్ని వేల మంది తమ ప్రాణాలను అర్పించిన చరిత్ర మన యొక్క భారతదేశ చరిత్ర కానీ స్వతంత్రం వచ్చిన తర్వాత 1949 నుంచి నేటి వరకు 42 మంది ఏబీవీపీ కార్యకర్తలు తమ ప్రాణాల ను దేశం కోసం సమాజం కోసం విద్యార్థుల కోసం తమ ప్రాణాలను అర్పించారు అదేవిధంగా 1947 తర్వాత జాతీయ జెండా కోసం ఏ ఒక్క వ్యక్తి కూడా ప్రాణాలర్పించిన చరిత్ర లేదు కానీ ఏబీవీపీ కార్యకర్త సామా జగన్మోహన్ రెడ్డి గారు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి ఉత్సవాలు జరుపుతుండగా అక్కడికి వచ్చినటువంటి నక్సలైట్లు ఆ యొక్క జాతీయ జెండాను దించి నల్ల జెండా ఎగరవేయడం జరిగింది. ఇది చూసిన ఏబీవీపీ కార్యకర్త వారితో పోరాడి నల్లజెండాను దించి జాతీయ జెండా ఎగరవేశాడు తమని వ్యతిరేకించాడు అనే నేపంతో సామా జగన్ మోహన్ ని వరంగల్ నడిబొడ్డున 42 కత్తిపోట్లతో వారిని చంపారు అదేవిధంగా విశ్వవిద్యాలయాల్లో నక్సలైట్లు ఎంతోమంది తీవ్రవాద సంస్థల కు చెందినటువంటి వ్యక్తులు విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి విద్యార్థులను పాటలతో ఆటలతో ప్రేరేపించి వారిని నక్సలిజం వైపు అడవి బాట పట్టించడం జరిగింది దీనిని అడ్డుకున్నటువంటి కల్వకుర్తి వాస్తవ్యులు నేరేడు చంద్రా రెడ్డి గారిని మరియు కల్లుకోల క ృష? వర్ధన్ రెడ్డి గారిని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హాస్టల్లో ఉన్నటువంటి ఏబీవీపీ కార్యకర్తలపై బాల్బులు జరిపి చంపడం జరిగింది అదేవిధంగా నల్గొండలో ఒక జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్నటువంటి వేచారి శీనన్న ఏబీవీపీ కార్యకర్త ఆ కళాశాలలో గద్దర్ లాంటి నక్సలైట్లు పాటలతో తమ యొక్క ఆటలతో ప్రేరేపించి ఆకర్షించుకొని విద్యార్థులను అడవి బాట పట్టించారు దానిని అడ్డుకున్నటువంటి శీనన్న కళాశాల బయట గేటు దగ్గర అతి కిరాతకంగా చంపడం జరిగింది. అయినప్పటికీ కూడా దేశంలో గాని రాష్ట్రంలో గాని ఎక్కడ కూడా ఏబీవీపీ తలవంచకుండా విద్యార్థి సమస్యలపై సామాజిక సమస్యలపై దేశ సమస్యలపై పోరాడుతూ విద్యార్థులను జాతీయ భావాలు కలిగిన విద్యార్థులుగా తయారు చేయడమే ఏబీవీపీ యొక్క పని ఏబీవీపీ వ్యక్తిని నిర్మాణమే దేశ నిర్మాణం అని చెప్పి వివేకానందుని మాట ఏబీవీపీ బాటగా స్వీకరించి ముందుకు వెళుతున్నటువంటి ఒక సంస్థ ఏబీవీపీ ఈ రకంగా చెప్పుకుంటూ పోతే దేశంలోకి బంగ్లాదేశ్ నుంచి చొరబడుతున్నటువంటి తీవ్రవాదులను అడ్డుకోవాలని నేపథంతో కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లక్ష మంది విద్యార్థులతో పురవీధులలో తిరుగుతూ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభతో ఆ రాష్ట్ర ప్రజలకు ధైర్యం ఇవ్వడం అదే రకంగా కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసరడం జరిగింది. అదేవిధంగా మన యొక్క భారతదేశానికి స్వతంత్రం కోసం 1857లో మొట్టమొదటగా స్వతంత్ర సంగ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో సిపాయిల తిరుగుబాటుగా వక్రీకరించింది కానీ ఏబీవీపీ మొదటి స్వతంత్ర సంగ్రామ యుద్ధానికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2007లో దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాకి ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి ప్రతి హై స్కూల్ సెంటర్ కి ఏబీవీపీ రథయాత్ర పేరుతో అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించి మారుమూల గ్రామంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థికి కూడా అది సిపాయిల తిరుగుబాటు కాదు దేశ స్వతంత్రం కోసం ప్రారంభమైనటువంటి మొట్టమొదటి స్వతంత్ర సంగ్రామయుద్ధంగా తెలియజేసినటువంటి ఘనత ఏబీవీపీ దే. పాలమూరు జిల్లాలో గతంలో ఆకలి కేకలతో కరువు కాటకాలతో అల్లాడుతున్న పాలమూరు జిల్లా ప్రజలను రైతులను ద ృష్టిలో ఉంచుకొని జల ఉద్యమ పాదయాత్ర పేరుతో అలంపూర్ నుంచి నల్లమల్ల అచ్చంపేట అడవుల వరకి పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు జిల్లా ప్రజల గోస వినిపించినటువంటి చరిత్ర ఏబీవీపీ ది అదేవిధంగా పాలమూరు జిల్లాలోని కోడంగల్ కోస్గి ప్రాంతాలలో రెండు గ్లాసుల పద్ధతిని మరియు వలసను ఆపడం కోసం ఏబీవీపీ సంవత్సరం పాటు సామాజిక సమరసత అనే పేరుతో అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కోడంగల్ కోస్గి ప్రజల యొక్క గోడును వినిపించినటువంటి చరిత్ర ఈ రకంగా చెప్పుకుంటూ పోతే దేశ సమస్యల కోసం పైన కానీ సామాజిక సమస్యల పైన గాని విద్యార్థుల సమస్యల పైన గాని నిరంతరం ముందుండి పోరాడుతున్న విద్యార్థి సంస్థ ఏబీవీపీ కావున రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలని విజయవంతం చేయవలసిందిగా అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ సంయుక్త కార్యదర్శులు మోహన్ హరిక ృష? పూర్వ కార్యకర్తలు విద్యార్థి నాయకులు అలాగే వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇతర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

## కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్



**వెల్దండ జూలై09 (పల్లె వెలుగు దినపత్రిక)** :కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నే పేదలకు సొంత ఇంటి కల సాకారం అవుతుం దని కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని జోర్య నాయక్ తండాలో నిరుపేదలకు మంజూ రైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకర్ నాయక్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడారు... విడతలవారీగా నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఎంపీ మల్లురవిఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి లకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సందకిషోర్. అరుణ్ నాయక్ మల్లేష్ నాయక్. బిక్కు నాయక్. లాలూ నాయక్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మైనంపల్లి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత..



**మల్కాజిగిరిపల్లె వెలుగు** మల్కాజిగిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కి చెందిన శ్రీనివాస్ చారికి మంజూరైన 21000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా శ్రీనివాస్ చారికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మంద భాస్కర్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్షేమంగా దొరికిన బాలుడు రిత్విక్ తల్లిదండ్రుల్లో ఆనందం




**వెల్దండ జూలై 9 (పల్లె వెలుగు దినపత్రిక):** బుధవారం ఉదయం చెదురుపల్లి గ్రామంలో కలకలం స ృష్టించిన బాలుడు అద ృశ్యం సుఖాంతమైంది రిత్విక్ (3) తిరిగి దొరకడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు వివరాల్లోకి వెళితే పోతే నీలమ్మ నరేందర్ దంపతుల కుమారులు వి రిషి రిత్విక్ లు తాత వెనుక బయటకు వెళ్లారు కొద్దిసేపటికి రిషి అక్కడే ఇంటికి రాగా రిత్విక్ కనిపించకపోవడంతో తల్లిదండ్రులు బంధువులు తీరా ఆందోళనకు గురయ్యారు చుట్టుపక్కల ఎంత వెతికినా కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెంటనే వెల్దండ పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేశారు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేసి అనుమానిత ప్రాంతాల్లో వెతకడం ప్రారంభించారు చివరకు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో రిత్విక్ క్షేమంగా కనిపించి తల్లిదండ్రులకు అప్పగించడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు బాలుడు అపారనకు గురయ్యాడా లేదా తప్పిపోయాడా అనే కోణంలో విచారణ జరిపిన పోలీసులు ఇది కిడ్నాప్ కాదు దారి తప్పి వేరే చోటకు వెళ్లిపోయిన సంఘటనని తెలిపారు

## కలం కన్నీటి చుక్కలు రాలుస్తూ ఒరిగిపోయింది

**పల్లె వెలుగు న్యూస్:** కదిలించే కథనాలను రాసే కలం కన్నీటి చుక్కలను రాల్చుతూ ఒరిగిపోయింది. కుటుంబం దిక్కులేనిది అయింది. యాజమాన్యాలు, ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. జై కొట్టిన జనాలు నాలుగు సంతాప సందేశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి చేతులు దులుపుకున్నాయి. జర్నలిస్టుల జీవితాలు గాలిలో దీపాలు. భరోసా.. భద్రతలేని ఉద్యోగాలు. భార్యల మీద ఈసడింపు బంగారం ఉండదు. అద్దె ఇల్లు.. చనిపోతే శవాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని దుస్థితి. సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ శనివారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన కుటుంబ పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఇద్దరు అమ్మాయిలు చదువుకుంటున్నారు. ఒక బాబు ఉన్నాడు. వీరి భవిష్యత్ ఏంటో ఆలోచిస్తేనే బాధనిపిస్తుంది. సొంత ఊళ్లో జాగలేదు. సొంత ఊళ్లో జాగలేదు. సిరిసిల్లలో అద్దె ఇంట్లో జీవనం సాగించిన ఆయన శవం బంధువుల ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితి. కొడుకు మ ృతదేహం వద్ద తల్లి రోదిస్తూ 'కొడుకా ఒక్క రూపాయి సంపాదించుకోలేదు పూల దండలు సంపాదించుకుంటున్నవారా..?కొడుకా.. నీ పిల్లల బతుకు ఏం కావాలిరా..? మాకు అగ్గి పెదుతావనుకుంటే.. మేం నీకు అగ్గిపెట్టాల్సి వస్తుంది కొడుకా..' అంటూ ఏడుస్తుంటే గుండె తరుక్కుపోయింది. జర్నలిస్ట్ మిత్రులు వ ృత్తిపరంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. దిక్కుతోచక తనువు చాలిస్తున్నారు.పాత్రికేయ మిత్రులు, నెలవారీ జీతంలేని జర్నలిస్టులు ఆలోచించాలి. ఇతర ఉద్యోగాలు లేదా వ్యాపారాల్లోకి మారిపోవాలి . భార్యాపిల్లల్ని కాపాడుకోవాలి. జర్నలిజం తిండి పెట్టదని తెలుసుకోండి. ఆ ఊబి నుంచి బయటికి వచ్చి స్వయం శక్తితో జీవించేందుకు ప్రయత్నించండి. కాసింత గౌరవమైన మిగులుతుంది. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.



## కే ఎల్ ఐ కాలువలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**కల్వకుర్తి జూలై 09 ( పల్లె వెలుగు దినపత్రిక):** ఈరోజు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి82 కాల్వను పరిశీలించి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులను పూర్తి చేసామని కేవలం 10% కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఒక్క నయా పైసా కూడా కేటాయించలేదని కల్వకుర్తి నియోజకవర్గం పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని నిజమైన నల్లమల్ల బిడ్డ అయితే కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు డి 82 కాలువ ద్వారా కల్వకుర్తి వెల్దండ, ఆమనగల్లు, మాడుగుల మండలం నాగిళ్ల వరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలనే లక్ష్యంతో కెసిఆర్ 35 వేల కోట్లతో పథకానికి మంజూరు చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ పథకానికి జైపాల్ రెడ్డి పేరు పెట్టి ఏం సాధించిందో తెలుపాలని అన్నారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ గౌడ్ తో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్.జూపల్లి మాజీ ఉపసర్పంచ్ జగపతి. కుప్పంగల్ల మాజీ సర్పంచ్ శేఖర్.అప్పుల శేఖర్ గౌడ్. జూపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతయ్య.బిక్షపతి.శ్రీరాములు.సత్తారిలి వెంకటయ్య.పెద్దయ యాదవ్. రామస్వామి. బికన్. బిగెల్సెయ్య.దయ.దేవస్వామి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రియాజ్.శివ. రామస్వామి%ఒ%రకుల్%ఒ%.ప్రశాంత్. భాస్కర్.క ృష?.నాగరాజు. జూపల్లి. చంద్రాస్ పల్లి.గోకారం.జెపల్లి రైతులు తదితరులు. పాల్గొన్నారు



## మ ృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం:

**కల్వకుర్తి జూలై 9 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన మేకల అల్లాజమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్న గారి సహకారంతో ఆర్థికసాయం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని క ృష?రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వట్టిపు బాలయ్య , మాజీ ఎంపిటిసి సభ్యులు కదల సంతోష మల్లేశ్ ,మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు ,మాజీ వార్డు సభ్యులు దొక్కా లింగం, నరేష్ గౌడ్, సత్యపాల్ , కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టిపు కిషోర్ , %దీ=ా% పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర తిరుపతయ్య, పల్సా రవి, మేకల బాలరాజు, శివ పురుషోత్తం ,తలారి పురుషోత్తం, రవి, ప్రవీణ్ ,మణిపాల్ , తదితరులు పాల్గొన్నారు



# మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థులుగా మన అందరి బాధ్యత





## ఎస్ కర్ణాటక - తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నాగర్ కర్నూల్ జిల్లా జులై 09 (పల్లె వెలుగు దినపత్రిక ):

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో నేడు %ూదీవూ% ఆవిరావే దినోత్సవం (జాతీయ విద్యార్థి దినోత్సవం) పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మహా ర్యాలీ నిర్వహించి రాంనగర్ కాలనీ లోని వివేకానంద విగ్రహం దగ్గర ఏబీవీపీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా లితెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ కరా?కర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..1949 జులై 9 నాడు ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థిని విద్యార్థులతో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడింది. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు ఎ సమస్య వచ్చినా వేంటనే పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుంది అలాగే ఈ దేశం కోసం స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది చనిపోతే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా దేశం కోసం 44మంది కార్యకర్తలు జాతీయ జెండా కోసం తుపాకీ గుండుకు గుండేను అడ్డుపెట్టి జాతీయ వాదం కోసం %=ాఖ% గుండాలకు వ్యతిరేకంగా పోరాడి భరతమాత కాళ్ళ దగ్గర పుష్పాంజలి లాగా వాళ్ళ తలలను సమర్పించారని విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మాత్రమే ఈ దేశం కోసం ఏత్యాగానికైనా వెనుకాడరు అని అలాగే ఇందిర గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఎమర్జెన్సీ వ్యతిరేకంగా ఉద్యమం చేసింది.

అస్సాం రాష్ట్రంలోకి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబాటు దారుల వస్తే "%ూాఎజు-ూూూవీ ూణాశ్ - ూాఎజు ×చీణ×ూ ూమీ==ూఔ%" నినాదం తో అస్సాం కి చొరబాటు దారులు రాకుండా ఉద్యమం చేసింది విద్యార్థి పరిషత్ మాత్రమే అని అలాగే కేరళ రాష్ట్రంలో జాతీయ వాదుల మీద దాడి జరిగితే చలో కేరళ పేరుతో లక్షమంది పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కేరళ ముఖ్యమంత్రి నియోజకవర్గం లో ర్యాలీ తీసి కేరళలో వున్న జాతీయ వాదులకు మేము అండగా వున్నాం అని చాటి చెప్పడం జరిగింది. ఆర్టికల్ 370 రద్దు చేయడంలో ఎన్నో ఏళ్లుగా ఎబివిపి ఉద్యమం ఫలితంగా రద్దయ్యింది నేడు అక్కడ వున్న ప్రజలు స్వేఛ్ఛావాయువులు పిలుస్తున్నారు అని, విద్య జాతీయకరణ కావాలని ఆనాడు గోడ మీద రాసిన రాతలు నేడు పార్లమెంట్ లో చట్టమై అమలులోకి వచ్చి నూతన జాతీయ విద్యా విధానం ప్రారంభం అయ్యింది. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది. నా రక్తం నా తెలంగాణ పేరుతో ఒకేరోజు ఇరవై వేల మంది విద్యార్థులతో రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ రణభేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉద్యమం లో ఎంతో మంది విద్యార్థులు చనిపోతుంటే ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని బ్రతికి వుండి ఆకుపచ్చని తెలంగాణ హరిత తెలంగాణ చూడాలని నా తెలంగాణకు హరితహారం పేరుతో ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటడం జరిగింది. అంతేకాదు ప్రతినిత్యం విద్యార్థులలో వుంటు ఎటువంటి సమస్య వచ్చినా విద్యార్థి పరిషత్ పరిష్కరిస్తుందని అలాంటి విద్యార్థి పరిషత్ 77వ ఆవిరావే దినోత్సవ సందరరేగా అందరికీ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థులుగా మన అందరి కర్తవ్యం అని విద్యార్థి పరిషత్ ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని ఈ దేశం కోసం పనిచేసే విద్యార్థి పరిషత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివశంకర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, సంయుక్త కార్యదర్శి మల్లేష్, కళాశాల ప్రెసిడెంట్ శివ, భరత్, జహీర్, రాజు, జానకి రాముడు, కృష? కుమార్,మహిళా కార్యకర్తలు కీర్తన, కృష?వేణి, గాయత్రి, హరిత, శ్రీవాణి, ప్రియ, ప్రవళిక, భార్గవి ఏబీవీపీ నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన



జూలై 9 పల్లె వెలుగు దినపత్రిక దమ్మాయిగూడ : కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని, రామలింగేశ్వర కాలనీ కుందన్‌పల్లి లో ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాఠశాల ఏర్పాటు చేసేందుకు బుధవారం కీసర మండల విద్యాశాఖ అధికారి యం జమదగ్ని గ్రామస్తులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచే పాఠశాలను ప్రారంభించే విధంగా స్థానిక కమిటీ హాల్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, కీసర స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం రవిచంద్రశేఖర్, సిఆర్పిలు రజనీ, మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏ బి వి పి శాఖ ఆధ్వర్యంలో 77వ ఆవిర్భావ దినోత్సవం



ఆమనగల్లు జూలై 09 (పల్లెవెలుగు దినపత్రిక): విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొదింస్తుందని ఎబివిపి 77వ ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని నగర కార్యదర్శి పురుగుల శివ జెండా ఆవిష్కరిచి స్వామి వివేకానంద విగ్రహం ఎబివిపి జెండాను ఆవిష్కరించి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు 77 వ వసంతాలుగా అవసరం ఉన్న ప్రతి విద్యార్థికి ఏబీవీపీ జెండా అండగా నిలిచిందని, దేశమంతా విస్తరించిన ఏబీవీపీ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడిందని తెలిపారు. దేశంలో ఎన్నో జాతీయవాద ఉద్యమాలకు నాయకత్వం వహించినఘనత ఏబీవీపీ దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లండం మల్లేష్ గోరటి భరత్ కోట్ర సురేష్, చెన్నంశెట్టి మల్లేష్,అంజి, సుమన్ నాయక్, సురేష్ నాయక్ ,శివ చారి,తరుణ్ రాథోడ్ సునీల్ ,అనిల్ పూర్వ నాయక్కు హిందూ శ్రీశైలం,మరియు ఉప్పుల నర్సింహ్మా గారు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారులి

# వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి.

**- మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు వినతిపత్రం అందజేసిన టి. డబ్ల్యు. జె. ఎఫ్. నాయకులు.**



మంచిర్యాలబ్యూరోజులై 09, పల్లె వెలుగు జర్నలిస్టులు చాలా పేదవారు, ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్ లు మాట్లాడుతూ.... భూముల ధరలు ఆకాశాన్ని అంటగా, వైద్యం చాలా పిరమైపోయిందని, ఈ నేపథ్యంలో వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో అద్దె ఇండ్లలో ఉండి చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కొందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు ( జర్నలిస్టులకు) ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా.. మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని వారు గుర్తు చేశారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు, కళ్లు మీడియానే కాబట్టి, మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల స్వంతింటి కళను సహకారం చేసినట్లు అవుతుందని వినతి పత్రం లో పేర్కొన్నారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి, ఈ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ శాసనసభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి, జే సతీష్, కోశాధికారి సబ్బని భాస్కర్, జాయింట్ సెక్రెటరీ బి సుమన్, జి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ సురేష్, ఈసీ మెంబర్స్ ఎం వేణుగోపాల్ గౌడ్, ఏ శ్రీనివాస్, వీరస్వామి, యూనియన్ సభ్యులు దేవరపల్లి ప్రభాకర్, మహమ్మద్ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ పురస్కారాన్ని చేర్చుకున్నారు. ఐదు దేశాల పర్యటనలో చివరిగా నమీబియాకు చేరుకున్న ఆయన, ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్'ను అందుకున్నారు. బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా ఈ గౌరవాన్ని ప్రధాని మోదీకి అందజేశారు. ఈ పురస్కారం పొందిన తొలి భారతీయ నేతగా ప్రధాని మోదీ నిలవడం గమనార్హం. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన అందుకున్న 27వ అంతర్జాతీయ పురస్కారం ఇది. ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోదీ నమీబియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందరరేగా ఆయన ఆ దేశ అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఆరోగ్య సంరక్షణ, ఇంధనం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నాలుగు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

# సార్వత్రిక సమ్మెకు రైతు సంఘం మద్దతు.

**కొండు బానేష్. రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి.**



మంచిర్యాల బ్యూరో జూలై 9, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ . కె. ఎమ్) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కొండు బానేష్ మాట్లాడుతూ.... ఈరోజు జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెకు సంపూర? మద్దతు ఇస్తున్నట్లు ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సూచించినట్లు సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి.2.)కు50 శాతం కలిపి మద్దతు ధరకు నిర?యించాలని ఇది రైతులకు చట్టబద్ధంగా అందాలని. దీనికి అనుగుణంగా వ్యవసాయేత్పత్తు ల సేకరణ చేయాలని. ఎస్ కే యం డిమాండ్ చేస్తుంది. రైతుల రుణాలన్నీ మాఫీ చేసి రుణ వియోచన చట్టం చేయాలని ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగ పడే విధంగా మార్చాలని రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని ఆపాలని విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య, ఒప్పందం రైతుల ప్రయోజనాలను పణంగా పెడుతున్నందువల్ల ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఎస్. కె ఎమ్. డిమాండ్ చేస్తున్నది. అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని. కూలి రోజుకురూ. 600కు పెంచాలని. రైతులు. వ్యవసాయ కార్మికులకు కనీస పెన్షన్. ను రూ.10.000 ఇవ్వాలని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ ఈ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ లేబర్ కోడ్ లు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను వమ్ము చేస్తూ కార్పొరేట్ యజమాన్యాలకు అనుకూలంగా రూపొందించారు. ఏ హద్దు అదుపు లేని ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నప్రభుత్వం. అమలు చేయబడుతున్న నాలుగు లేబర్ కోడ్ లు కాంట్రాక్టు కార్మికుల నియామకాన్ని చట్టబద్ధం చేస్తుందని. యాజమాన్యం ఇష్టం వచ్చినప్పుడు కార్మికులను పనిలో తీసుకొని ఆ తరువాత వారిని పని నుండి తొలగించే విధానం అమలుకు దారితీస్తుందని, అందువల్ల ఈ కోడ్ ల అమలును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నం అని అన్నారు. కార్మికుల ఆరోగ్యానికి. వారి మనుగడకు. సంక్షేమానికి ఈ కోడ్ లు వ్యతిరేకం ఈ కార్మికులంతా రైతు కుటుంబాల నుండి వచ్చిన వారేనని అందువల్ల వీరి సమస్యల పరిష్కారం జరుగుతున్న సమ్మెకు ఎస్. కె. ఎమ్. మద్దతుగా నిలబడుతుంది. అదే విధంగా విద్యుత్ రంగ కార్మికులు ఆందోళనకు ఎస్. కె. ఎమ్ పూర్తి మద్దతును ప్రకటిస్తున్నది. వీరు విద్యుత్ ప్రైవేట్ కరణను. ముందుగా చెల్లించి వాడుకునే మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నారు. గృహ వినియోగ దారులందరికీ 300ల యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర?యాలతో కూడిన అమెరికా వాణిజ్య ఒప్పందం వీలు కల్పిస్తున్నది. భారీ రాయితీలతో ఉత్పత్తి అయ్యే అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులతో భారత రైతులు పోటీ పడలేరు. ఈ సందరరేలోనే అమెరికా తన కంపెనీలకు ఆహార రంగంలో కూడా భారత దేశంలో వ్యాపారం చేయడానికి పూర్తి స్వేఛ్ఛ ఇవ్వాలని ఒత్తిడి చేస్తుంది. ఏ సుంకాలు లేని అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి భారత రైతులను నిస్సహాయ స్థితిలో పడేసి దివాలా తీస్తుంది. పాలు. పాల ఉత్పత్తులు . సోయ. చిక్కుడు. పత్తి. గోధుమలు. మొక్కజొన్న. బియ్యం. పప్పు ధాన్యాలు. నూనె గింజలు జన్యు మార్పిడి పంటలు. పండ్లు. కూరగాయలు. శుద్ధి చేసిన ఆహార చౌక దిగుమతులు భారత రైతుల ఆదాయాన్ని వారి జీవనాన్ని కొల్లగొడుతాయి. ఇదే సమయంలో భారత ప్రజ పంపిణీ వ్యవస్థను విఛిన్నం చేసేందుకు మోడీ ప్రభుత్వం పై ట్రంప్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఒత్తిడి చేస్తుంది. అలాగే ఇంధనం. ఎరువుల సరఫరాల్లో రైతులకు ఇస్తున్న రాయితీలను ఉపసంహరించేందుకు కూడా ఒత్తిడి చేస్తుంది. ఇదే సమయంలో అమెరికాకు అనుకూలంగా భారత పేటెంట్ చట్టాన్ని మార్చాలని ఒత్తిడి చేస్తుంది. ఇవన్నీ భారత ఆహార భద్రతను. రైతుల మనుగడను ప్రమాదం లో పడేసేవేనని, రైతు. కార్మిక. వ్యతిరేక విధానాలను మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శనిగారపు ఎల్లయ్య రైతు సంఘం కన్నెపల్లి గ్రామ కార్యదర్శి. అతిమల విజయ. మర్మల సుజాత. తోటపల్లి దానయ్య. పిట్టల సరోజ. చికినం పద్మ. బుడిమ వెంకటేష్. బోయిరి లక్ష్మి. కిరణ్ కుమార్. బోయిరి తారక. పాల్గొన్నారు.

# జగన్ పర్యటనలో మామిడి కాయలు పారబోసేందుకు ట్రయల్ రన్ జరిగింది: నాదెండ్ల మనోహర్ సంచలన ఆరోపణలు

ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి వాహనం వద్ద మామిడి లోడ్ పారబోసేందుకు ట్రయల్ రన్ జరిగిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఇదే విషయాన్ని నిందితులు పోలీసుల విచారణలో అంగీకరించారని ఆయన తెలిపారు. శాంతిభద్రతల సమస్యలను సృష్టించేందుకే మామిడి కొనుగోళ్లపై కృత్రిమ సమస్య సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను జగన్ పరామర్శించడానికి వెళ్లినప్పుడు కావాలని మామిడి కాయలను వాహనాల కింద వేసి తొక్కించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని విధులనుండి తొలగించాలి. ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్.

**కోటపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ లిపాఠశాల విద్యార్తినిల పట్ల అసబ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ జిల్లా గిరిజన అభివృద్ధి,సంక్షేమ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు.**



మంచిర్యాల బ్యూరో జూలై 9, పల్లె వెలుగు ఈ సందరరేగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.... జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఘటనలు జరగడం బాధాకరమని,సదరు ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థులను అందంగా ఉన్నారంటూ మాట్లాడటం వారిని తాకరాని చోట తాకడం లాంటి పనులు చేస్తూ విద్యార్థులను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వెంటనే సదరు ఉపాధ్యాయుడి పై పోక్సోచట్టం కింద కేసు నమోదు చేసి విధులను నుండి శాశ్వతంగా తొలగించాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా పాలనాధికారి స్పందించి బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళ ప్రధాన ఉపాధ్యాయురాలీని నియమించాలని తద్వారా మాత్రమే ఆశ్రమ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులలో ఉన్నటువంటి అపోహలు తొలుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జుమ్మిడి గోపాల్, బచ్చల అభిరామ్,వడ్లకొండ సంజయ్, పూరేళ్ళ నితీష్,సమ్మయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు బాధితులపై నిమ్స్ హెల్త్ బులెటిన్.. ముగ్గురి పరిస్థితి విషమం

కల్తీ కల్లు సేవించి అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్లో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనలో మొత్తం 20 మంది ఆసుపత్రిలో చేరగా, వారి ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్ వైద్యులు ఈరోజు హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశారు. నిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఎంవీఎస్ సుబ్బలక్ష్మి ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. విషమంగా ఉన్నవారిలో మోనప్ప అనే వ్యక్తికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే, దేవదాస్ అనే బాధితుడికి ఇదివరకే డయాలసిస్ చేస్తుండగా, కృష?య్య అనే మరో బాధితుడికి కూడా డయాలసిస్ నిర్వహించాలని నిర?యించినట్లు ఆమె వివరించారు.

మిగిలిన 17 మంది బాధితుల ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని డాక్టర్ సుబ్బలక్ష్మి స్పష్టం చేశారు. వారందరినీ వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని, అవసరమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

# నిఖార్సైన నాయకురాలికి ఘనంగా జన్మదిన శుభాభినందనల వెల్లువ...

**తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క జన్మదినోత్సవం సందర్భంగా అంబరాన్ని అంటిన సంబరాలు...**
**ప్రియతమ నాయకురాలి పుట్టిన రోజు సందర్భంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో కార్యకర్తల ఆనందోత్సవాలు...**
**కేకును కట్ చేసి మంత్రి సీతక్క జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ...**

ములుగు జిల్లా బ్యూరో :( పల్లె వెలుగు ) జులై 9: గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క జన్మదినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష? కేకును కట్ చేసి సీతక్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా వెంకటకృష? మాట్లాడుతూ ముందుగా మన ప్రియతమ నాయకురాలు, మనందరి ఆడబిడ్డ, అడవమ్మ ఒడిలో పెరిగిన అడివి బిడ్డ సీతక్కకి మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సీతక్క నిఖార్సైన, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకురాలు అని, ఒక రాజకీయ నాయకురాలిగా మాత్రమే కాకుండా, మానవతా వాదిగా, ప్రశ్నించే గొంతుకగా మారి ప్రజల ఇబ్బందులను తొలగించడంలో తనకి సాటి ఎవరు లేరని అన్నారు. నిర్మలమైన, నిష్కల్మషమైన మనసుతో ప్రజలందరి హృదయాలను చూరగొన్న నిరాడంబరి సీతక్కని,

సీతక్క ములుగు గడ్డ మీద ఉండడం నిజంగా మన అదృష్టం అని, సీతక్క 2018 ఎన్నికల్లో గెలవగానే మనకు ములుగు జిల్లా వచ్చిందని, సీతక్క పోరాట పటిమ వల్లనే మల్లంపల్లి మండలం అయింది అని, సీతక్క నేడు చొరవ తీసుకుని మరీ ములుగు గ్రామాన్ని మున్సిపల్ చేసిందని, ఏటూరునాగారం డివిజన్ చేసిందని, గిరిజన విశ్వవిద్యాలయ తరగతులను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించింది సీతక్క గుర్తు చేశారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అని అన్నారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సంవత్సరంన్నర కాలంలోనే ములుగు నియోజకవర్గంలో నాలుగు వందల కోట్ల చొప్పున అంతర్గత రోడ్లు, ములుగు



జిల్లా కేంద్రంలో అధునాతన బస్టాండ్, ఏటూరునాగారం బస్ డిపోలకు శంకుస్థాపనలు వేయించిందని, అత్యంత ప్రతిష్టాత్మక మేడారం జాతరను ఒంటిచేత్తో సమర్థవంతంగా నడిపించిందని అన్నారు. అలాగే ములుగు నియోజకవర్గానికి ఆరువేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత సీతక్క అని అన్నారు. అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలతో తన కీర్తి, ప్రతిష్టలు ఖండాంతరాలు దాటించి, ములుగు నియోజకవర్గాన్ని ప్రపంచం నలుమూలల తెలిపిన ఐరన్ లేడీ సీతక్క అన్నారు. వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ప్రజా క్షేత్రంలో, ప్రజా నాయకురాలిగా, ప్రజా సమస్యలు తొలగిస్తూ, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి తో పాటుగా గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇందిరా మహిళా శక్తి సంబరాలు.



కేసముద్రం, జులై 09(పల్లె వెలుగు : తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కొమిరె వెంకన్న కళా బృందం బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి లో కళాజాత నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మహిళలకు ఇందిర మహిళా శక్తి క్యాంటీన్, స్వయం సహాయక సంఘాల సభ్యులు చనిపోతే రూ.10 లక్షల భీమా ఏర్పాటు, మహిళలు వ్యాపారం చేసుకోవడానికి కోసం రుణాలు అందజేసి ఆర్థిక ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. దీనిలో భాగంగా మహిళలతో పాటు ప్రజలను పాటల ద్వారా చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బండ వెంకన్న, మిట్టగడుపుల భరత్, మిమిక్రి సురేష్, వంగూరి శ్రీనివాస్, జిన్నా, ప్రవీణ్ కుమార్ దేశెట్టి, పోతురాజు అశ్విని, చెడుపాక కవిత, ఈసం సింధూజ, యాకూబ్ శావలి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నిత్యశ్రీకి సమ్మి గౌడ్ ఆశీర్వాదం.



కేసముద్రం, జులై 09పల్లె వెలుగు˘): బుధవారం కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి కవిత-మహేష్ గౌడ్ దంపతుల కుమార్తె నిత్యశ్రీ గౌడ్ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని చిన్నారి నిత్యశ్రీ కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి, చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి చిన్నారిని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండేలా ఆ దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని మనసూర్తిగా కోరుకుంటూ నిత్యశ్రీ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, రవి కళ్యాణ్, వెంకట్ గౌడ్, హర్యా నాయక్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఈవో పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**అక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆలయ భూములను పరిరక్షించాల్సిందే**
**ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ సంఘటనపై వెంటనే స్పందించాలి**
**విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి. ఖమ్మం జిల్లా ఇన్చార్జి అర్వపల్లి నగేష్**

ఖమ్మం టౌన్: ( పల్లె వెలుగు ) జూలై 9 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పురుషోత్తమపట్నంలో భద్రాచల రామాలయానికి సంబంధించిన భూములను అక్రమదారుల నుండి కాపాడేందుకు తన సిబ్బందితో వెళ్ళిన ఆలయ ఈవో రమాదేవిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఖమ్మం జిల్లా



ఇన్చార్జి అర్వపల్లి నగేష్ అన్నారు. ఆలయ భూములను అడ్డుకునేందుకు వెళ్లిన ఈవో మరియు సిబ్బందిపై భూఅక్రమణదారులు దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దాడిలో ఈవో రమాదేవి స్పృహ కోల్పోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ సంఘటనపై గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఆలయ భూముల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించాలని, దాడి చేసిన నిందితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆలయ భూముల పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో ఆలయ భూముల పరిరక్షణకై ఇప్పటికే ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉప్పతల రామారావు, ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు జయగుణ, భద్రాది కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు తోట రాధాకృష? తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మోడల్ స్కూల్ యందు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూలై 9 : బుధవారం మోడల్ స్కూల్ జవహర్ నగర్ మరియు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయి యందు ఏర్పాటు చేయబడిన కంప్యూటర్ ల్యాబ్ ను ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి ప్రారంభించడం జరిగింది. ఇరు పాఠశాలలలో ప్రతి పాఠశాలకి 10 కంప్యూటర్లు మరియు ఒక ప్రింటర్ అందజేసినటువంటి డాక్టర్ అంబటి శ్రీజన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అగ్రికల్చర్ కాలేజ్ ఆరెపల్లి వరంగల్ మరియు ఏ శ్రీధర్ రాజు ఫౌండర్ ప్రెసిడెంట్ కాకతీయ కళ పీఠం వరంగల్ గారిని అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి అభినందించడం జరిగింది. మరియు పాఠశాలకు కంప్యూటర్లు మరియు ప్రింటర్ అందించినందుకు దాతలకు పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినిలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ గ్యాదరి రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మోడల్ స్కూల్ జవహర్ నగర్ ప్రిన్సిపల్ కృష?, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయి స్పెషల్ ఆఫీసర్ వెంకట లక్ష్మీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# నేను ప్రాథమిక, ఉన్నత విద్య ప్రభుత్వ బడి లోనే చదువుకున్నా!

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి. పట్టుదలతో ఎదగాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 9 : బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇనోసీస్ సంస్థ చే ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు. తాను కూడా ప్రాథమిక, ఉన్నత విద్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు యందు చదువుకున్నానని ఆ రోజుల్లో ఎస్టీ హాస్టల్ యందు ఉండి, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని చదువుపై ఉన్న ఆసక్తితో తాను పి హెచ్ డి పూర్తి చేశానని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పేదరికం అడ్డు కాదని విద్యార్థులు గుర్తించాలని అన్నారు. అత్యంత పేద కుటుంబం నుండి వచ్చిన తాను ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించానని రాజకీయ రంగంలో రాణిస్తున్నా నంటే తను అభ్యసించిన చదువు ఉన్నత విద్యా తనకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇనోసీస్ సంస్థ ద్వారా 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక విద్యను పెంపొందించుకొని ఉత్తమ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంత్రి తెలిపారు. అనంతరం పాఠశాలలో ఆరు లక్షల నిధులతో మూడు టాయిలెట్ బ్లాకుల నిర్మాణ పనులను



మంత్రి సీతక్క, కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి చంద్రకళ, సెక్టోరల్ అధికారులు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, డి ఎస్ ఓ జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న కార్మిక సంఘాలు.



కేసముద్రం, జులై 09పల్లె వెలుగు బుధవారం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్లో దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు రాష్ట్ర బహుజన వామపక్షాల, కార్మిక సంఘాల జేఏసీ ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేసిన వాటిని రద్దు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయకుండా ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచిన నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల ఒకే విధానమును కలిగి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, రమణబోయిన సురేష్, బోలకొండ సూరయ్య, నేరడ వీరస్వామి, రామి, రాజు పందుల ఎల్లమ్మ, పుష్ప, భూలక్ష్మి, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ నుండే విద్యార్థులు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి.




**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 9: ప్రైమరీ స్కూల్ నుంచే విద్యార్థులు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా విద్యాశాఖ, దిశా ఫౌండేషన్, ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ సౌజన్యంతో రెండవ దశలో జిల్లాలోని 50 ప్రాథమిక పాఠశాలల్లో లర్న్ టు రీడ్ 90 రోజుల విద్యా కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం, విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, ఆంగ్ల నైపుణ్యాల సాధన కోసం ములుగు జిల్లాలో విద్యాశాఖ, దిశా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఇంగ్లీష్ బోధన కోసం చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. దిశా స్వఛరేద సంస్థ వారి సేవలను, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆశించిన ఫలితాలు సాధించినందున ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ మరో 50 పాఠశాలల్లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు సహకరించి దిశా ఫౌండేషన్ సహకారంతో భోధించి పిల్లలకు ఆంగ్ల బాష పై పట్టు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్షం రాజు, సెక్టోరల్ అధికారులు రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, స్వఛరేద సంస్థ ప్రతినిధులు ఐశ్వర్య, మంజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కేసముద్రంలో ఘనంగా ఎబివిపి వ్యవస్థాపక దినోత్సవం.

కేసముద్రం, జులై 09పల్లె వెలుగు కేసముద్రం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల వద్ద నగర కార్యదర్శి, కేసముద్రం జోనల్ ఇంచార్జ్ నునావత్ గణేష్ ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిలి ముఖేష్ మాట్లాడుతూ భారత దేశంలో దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంస్థ ఎబివిపి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ ఎబివిపి అని, ఎబివిపి ప్రపంచంలోనే నంబర్ వన్ విద్యార్థి సంస్థ అని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలోని విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని భావించి, 1949 జూలై 9న ఎబివిపి రాజ్యాంగబద్ధంగా స్థాపించబడిందని, విద్యార్థుల అభివృద్ధి, జాతీయ పునర్నిర్మాణం అనేవి ఎబివిపి యొక్క మూడు పదాలు, జ్ఞానం, వ్యక్తిత్వం, ఐక్యత లక్ష్యాలు అన్నారు. ఎబివిపి అనేది సూత్ర ప్రాయమైన సంస్థ అని, ఇది జాతీయవాద సూత్రంపై నడుస్తుందని, జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై రాజీ పడదని, దేశవ్యాప్తంగా విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించామని అన్నారు. ఈ జాతీయ ఉద్యమానికి మెరుగైన దిశానిర్దేశం చేయడానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఎబివిపిలో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు భూక్య మహేష్, చాణక్య, అజయ్, వరుణ్, సాయి దత్త వొకేషనల్ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com